


# 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 26, నవంబర్ 2022 16 పేజీలు



# బరితెగించిన ఇసుక మాఫియా

**అనుమతులు నిల్ — బిజినెస్ ఫుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం కేంద్రంగా ఇసుక మాఫియా కొత్తపందాకు తెరలేపుతూ భద్రాచలం సరిహద్దులో ఆంధ్రప్రాంతమైన గుండాల ఇసుక ర్యాంపు నుండి నిత్యం భారీ స్థాయిలో ఇసుక లారీలు ఓవర్‌లోడ్‌తో తెలంగాణ మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఈ అక్రమ దందాపై ప్రభాతవార్త సేకరించిన వివరాలలో కళ్ళుబైర్లు కమ్మే వాస్తవాలు వెలుగుచూసాయి.



2లో..

- పెసా చట్టానికి తిలోధకాలు
- గోదావరి గర్భంలో భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు
- ఆంధ్రా టూ తెలంగాణ రైట్ రైట్
- నకిలీ వేబిల్లుతో ... కోట్ల సంపాదన ..?
- ఆంధ్ర ఇసుక మాఫియాకు తెలంగాణ అధికారుల అండదండలు



తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు..

# దేశానికే ఆదర్శం

- రానున్న రోజుల్లో శీతల గిడ్డంగుల నిర్మాణం
- రూ. కోటిన్నర వ్యయంతో సాగునీటి ప్రాజెక్టు పూర్తి
- కరోనా వల్ల పూర్తి రుణమాఫీ చేయలేకపోయాం
- త్వరంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- యాపిల్ కాశ్మీర్‌లోనే కాదు ఆదిలాబాద్‌లో పండిస్తున్నాం
- మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం, నవంబర్ 25, ప్రభాతవార్త ః



తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులే దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. రఘునాథపాలెం మండల జింకల తండా వద్ద రూ. 14.90కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి అయిన 20వేల మెట్రిక్ టన్నుల సామ్రాజ్యం కలిగిన గోదాములను రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర గిడ్డంగుల మార్కెటింగ్ చైర్మన్ సాయిచందుఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాటి ఉమ్మడి రాష్ట్రంలో పండించిన పంటను రైతులు 2లో...




## రామయ్య సేవలో రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్

భద్రాచలం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వికాస్ రాజ్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీరామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన అధికారులకు దేవస్థానం ఈవో శివాజీ, అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద స్వామి వారి దర్శనం చేసుకున్న తర్వాత అధికారులను స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మి తయారమ్మ, ఆంజనేయ స్వామిని దర్శించిన అనంతరం ఈవో శివాజీ స్వామి వారికి సంబంధించిన పట్టు వస్త్రాలు ప్రసాదం

## కంట తడి ఆరకుండానే..

### తండ్రికి తగ్గ తనయ

ప్రభాతవార్త, రఘునాథపాలెం

శభాష్ కృతిక.. తండ్రి అడవిలో వీరమరణం పొందిన ఆ విషాదం ఆమె వెన్నాడుతున్నా మొక్కవోని దీక్షతో తండ్రి ఆశయం నెరవేర్చింది. గొత్తికోయల చేతిలో హత్యకు గురైన రేంజర్ శ్రీనివాసరావు




## నెలలు గడుస్తున్నా నిధులు లేవు

- నిధులు వచ్చే వరకు పంచాయతీ పనులు చేయలేం
- నిరసనకు దిగిన సర్పంచ్‌లు






# భద్రాద్రి కేంద్రంగా బరితెగించిన ఇసుక మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర విభజనలో భాగంగా పోలవరం ముంపు మండలాలుగా ప్రకటిస్తూ ఆంధ్రలో కలబడిన ఎటపాక మండలం గుండాల గ్రామంనందు నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్ర ప్రభుత్వం నుండి అనుమతులు పొందినట్లుగా చూపిస్తూ ఇసుక ర్యాంపు ఒక గుత్తే దారుడు నిర్వహిస్తున్నాడు. ఈ గ్రామం భద్రాచలం నకు సరిహ ద్దు గ్రామం కావడంతో భద్రాచలం కేంద్రంగా చేసుకుని ఈ గుత్తేదారుడు స్థానిక కొంతమంది వ్యక్తులతో కలిసి అక్రమ ఇసుక దందాకు తెరలేపాడు. నేరుగా భారీ యంత్రాలను గోదావరి గర్భంలో ఉంచి రాత్రి వెనక పగలు వెనుక లారీలకు లోడ్ చేస్తూ ఓవర్‌లోడ్‌తో భద్రాచలం మీదుగా ఖమ్మం, హైద్రాబాద్ పట్టణాలకు తరలిస్తున్నారు. సుమారు 6 నెలల నుండి ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుండగా మధ్యలో మూడు నెలల పాటు గోదావరి వరదల కారణంగా మూతబడినది. గోదావరి నది నీటిమట్టం తగ్గడంతో సుమారు నెల రోజుల నుండి మరలా ఈ అక్రమ ఇసుక రవాణా మొదలైంది. అంతేకాకుండా భారీ యంత్రాలను గోదావరి గర్భంలోనికి దింపి యంత్రాల ద్వారానే నేరు గా నింపుతూ బహిరంగంగా నిబంధనలకు తిలోధకాలు పలికి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

**-అనుమతులు నిల్ బిజినెస్ ఫుల్**

ఎటపాక మండలం గుండాలలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుకు ఎన్విరాల్‌మెంట్ అనుమతులు కానీ, నీటిపారుదల శాఖ అనుమతులు కానీ, లేనట్లు ప్రచారం సాగుతుంది. పెసా చట్టం ప్రకారం స్థానిక గిరిజనులతో సొసైటీ ఏర్పాటు చేసి వారి ద్వారా ఇసుకను మనుషుల ద్వారా ట్రాక్టర్‌లకు నింపి గోదావరి ఒడ్డున తరలించాలి. అట్టి తరలించిన స్టాక్ పాయింట్ నుండి అమ్మకాలు కొనసాగించాలి. కానీ ఇక్కడ నిర్వహిస్తున్న ర్యాంపునకు నిజంగా అనుమతులు ఉన్నాయా ..? అనే అనుమ తులు గిరిజన సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇక్కడి నుండి జయప్రకాష్ పవర్ వెంట్రూస్ లిమిటెడ్, టర్కీ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో విజయవాడ కేంద్రంగా ఇసుక రవాణా వేబిల్లును జారీ చేస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, ఇది పెసా చట్టా నికి విరుద్ధమని, ఏజెన్సీ నిబంధనలను త్రుంగలో తొక్కి ఇసుక దందా కొనసాగిస్తున్న ఈ ర్యాంపుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్య మం చేపడతామని హెచ్చరిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ ర్యాంపు నుండి ప్రతి రోజు పదుల సంఖ్యలో లారీలు ఓవర్‌లోడ్‌తో భద్రాచలం మీదుగా ప్రయా ణిస్తున్నా స్థానిక అధికారులు పట్టించుకునే దాఖ లాలు లేవు. గుత్తేదారు లక్షలాది రూపాయల సంపా దనకు కొత్త మార్గం ఎంచుకున్నాడని, ఏజెన్సీలో ఉన్న గిరిజనులకు అన్యాయం చేస్తూ చట్టాలను అవహేళన చేస్తూ తన వెనుక అధికార పార్టీ అండదం డలున్నా యని, ఇక్కడ ప్రాంత ప్రజలను భయబ్రాం తులకు గురిచేస్తున్నారని, ఇతడిపై చర్యలు తీసుకో వాల ని గిరిజన సంఘాలు అధికారులను డిమాండ్ చేస్తున్నాయి.

**-ఆంధ్రా టూ తెలంగాణ రైట్ రైట్**

భద్రాద్రి సరిహద్దు ప్రాంతం నుండి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో ఆంధ్రాలో కలిసిన గుండాల ఇసుక ర్యాంపు నుండి బహిరంగంగానే అక్రమ ఇసుక రవాణా భద్రాచలం మీదుగా జరుగుతుంటే ఇక్కడున్న అధికా రులు చూసి చూడనట్లు ప్రవర్తిన్నారని, దీని వెనక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ప్రజాసంఘాలు ఆరోపి స్తున్నాయి. ఇటీవల కాలంలో పంపకాలలో తేడా రావ డంతో సుమారు నాలుగు రోజుల పాటు ఈ ర్యాంపు నుండి వచ్చిన వాహనాలను భద్రాచలం చెక్‌పోస్టు వద్ద నిలిపివేయడం జరిగిందని అనంతరం అధికారులు గుత్తే దారు ఒక అవగాహనకు వచ్చిన తరువాత విడిచి పెట్టినట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తు న్నాయి. ఆంధ్ర ప్రదేశ్ నుండి తెలంగాణలోనికి ఇసుక రవాణాకు ఎటు వంటి అనుమతులు తెలంగాణ ప్రభుత్వం కల్పించలేదు. కానీ తెలంగాణ మీదుగా యద్ధేచ్చగా ఆంధ్ర నుండి ఇసుక తరలిపోతుంటే ఎక్కడ తెలంగాణ అధికారులు కేసులు నమోదు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.

**-నకిలీ వేబిల్లుతో ... కోట్ల సంపాదన ..?**

తెలంగాణ సరిహద్దు ఆంధ్ర ప్రాంతంలో ఇసుక ర్యాంపు నుండి ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్న లారీలకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి వస్తున్నట్లుగా వేబిల్లులను సృష్టించి తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం నుండి ప్రయాణిస్తున్నట్లు చూపించడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇట్టి రవాణా కొరకు జారీ చేసిన వేబిల్లును పరిశీలించగా గుండాల నుండి కర్నూలుకు తరలించడానికి జారీ చేయడం జరిగింది. అట్టి వేబిల్లు సాయంత్రం 6,43 నిమిషాలకు జారీ చేయడం జరిగింది. ఇట్టి వే బిల్లుతో ప్రయాణిస్తున్న లారీ ఖమ్మం జిల్లాకు చెందినది. ఇట్టి వేబిల్లుపై జారీ చేసిన అధికారి పేరు కానీ, స్టాంప్ కానీ ఎక్కడ కనిపిం చకపోవడం గమనార్హం. ఇట్టి వేబిల్లుపై ముద్రించబడిన ఫిర్యాదుల అధికారి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్‌కు ప్రభాతవార్త చరవాణి ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా అట్టి నెంబర్ మనుగడలో లేదని రావడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. అటువంటి వేబిల్లులతో గుత్తేదారులు కోట్లాదిరూపాయలు సంపాదించుకుంటూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-ఆంధ్ర ఇసుక మాఫియాకు తెలంగాణ అధికారుల అండదండలు**

తెలంగాణ సరిహద్దు ఆంధ్రా ప్రాంతంలోని గుండాల ఇసుక ర్యాంపు నుండి ఇసుకను ఓవర్‌లోడ్‌తో లారీల ద్వారా తెలంగాణ ప్రాంతం భద్రాద్రికొత్తగూడెం జిల్లా మీదుగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు ఉదాశీనతను ప్రదర్శించడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దీనిపై తెలంగాణ టిఎస్‌టిఎంసీ కొత్తగూడెం అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలోని ఇసుక ర్యాంపు ఉన్నట్లు వారికి తెలియదని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం వేబిల్లుతో మాత్రమే భద్రాచలం మీదుగా వాహనాలు ప్రయాణిస్తున్నాయని తెలియజేశారు. అట్టి వాహనాలకు తెలంగాణ రాష్ట్ర వేబిల్లులు జారీ చేస్తున్నామని, ఇటీవల కాలంలో కొన్ని లారీలు ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తుండగా అట్టి వాటిని ఆపి వెనక్కు పంపించామని తెలియజేయడం వెనుక అధికారులకు, గుత్తేదారులకు ఉన్న సంబంధాలు బహిర్గతం అవుతున్నాయి. అంతేకాకుండా ఓవర్‌లోడ్‌తో వాహనాలు ప్రయాణించడంపై భద్రాచలం ఎంవిఐను వివరణ కోరగా ఓవర్‌తో లారీలు తెలంగాణ బార్డర్‌లోకి రావడం వాస్తవమేనని, అట్టి వాహనాలను భద్రాచలం బ్రిడ్జి వద్ద ఆపివేసి వెనక్కు పంపడం జరిగిందని, ఓవర్‌లోడ్ తగ్గించుకుని నిబంధనల ప్రకారం ఇసుకతో లారీలు వచ్చిన పిదపనే తెలంగాణ మీదుగా పంపడం జరిగిందని తెలియజేశారు. ఓవర్‌లోడ్‌తో తెలంగాణ బార్డర్‌లోకి వచ్చిన లారీలపై కేసులు నమోదు చేయాల్సిన అధికారులు తిరిగి వెనకకు పంపి సరిచేసుకుని రమ్మని సలహా ఇవ్వడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనిని బట్టి ఆ ఆంధ్ర ఇసుక మాఫియాకు, తెలంగాణ అధికారులకు అవగాహన ఉన్నట్లుగా అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

# తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులే దేశానికి ఆదర్శం

దాచుకునే వెసులు బాటులో లేకుండా పోయిందని,దానికి శాశ్వత పరిష్కారం చేయాలనే ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఖమ్మం జిల్లా వైవిద్యమైన వ్యవసాయ చేయడంలో ఖమ్మం జిల్లా ముందుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు సరఫరాతో ఖమ్మం జిల్లాలో ప్రతి పంటను రైతులు స్వేచ్ఛగా పండిస్తున్నారని, ప్రతి ఏడాది ఆయా పంటల దిగుమతి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందన్నారు. వ్యవసాయం చేసూనతనే రైతులు ఆనందం పొందుతారన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పత్తిని అద్భుతంగా పండిస్తున్నారు. ఖమ్మం జిల్లా నుంచి అత్యదికంగా పండిస్తున్న వారిలో జిల్లా ముందంజలో ఉందన్నారు. వ్యవసాయం చేయాలంటే విద్యుత్ ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు ఉంటుందో ఆయా అదికారులకే తెలియదన్నారు. కానీ పోడు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తూ వ్యవసాయ రంగాన్ని నడిపిస్తున్నారని అన్నారు. నాడు పొలాల్లో ఒక్క ట్రాన్స్‌పార్మర్ కలిపితే మళ్ళీ అక్కడ మరొక ట్రాన్స్‌పార్మర్ రావాలంటే ఆగోస రైతులకే తెలుసన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీరు అందించడంతో రైతు లు, గ్రామస్తులు వ్యవసాయ పనులలో నిమగ్నమై గ్రామంలో సమావేశా లకు, సభలకు వచ్చే పరిస్థితి లేదన్నారు. మానవ జీవన మనుగడకు నీరే మూలాధారమని, నీటని ఒడిసిపట్టే పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

**- మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ....**

బారత దేశంలో కొతనత గోదాములు ఎకనకడా కట్టడం లేదు. ఒక తెలంగాణలోనే కొత్త గోదాములు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. అందుకే గోదాములు కడుతున్నాం. ఉత్తరాది రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పడిపోతుంటే తెలంగాణలో వ్యవసయా ఉత్పత్తులు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. తెలంగాణ వచ్చినప్పుడు అన్ని వ్యవసాయ ఉత్పత్తులు కలిసి 68లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. రాష్ట్రంలో 10లక్షల ఎకరాల ఉద్యానవన పంటలు ఉన్నాయి. ఒక కోటి 50 లక్షల ఎకరాల వ్యవసాయోగ్యమైన భూమి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది. ఒక లక్ష 46వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు పండిస్తున్న ఘనత తెలంగాణాది. 65లక్షల మంది రైతు కుటుంబాలకు రైతుబంధు అందుతోంది. ఒక కోటి 48లక్షల ఎకరాలకు రైతుబందు అందజేశాం. దేశంలో సాగుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ప్రపంచ జనాభా 800కోట్లు దాటింది. అమెరికయాలో 90కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే భారత దేశంలో 40కోట్ల ఎకరాల భూమి వ్యవసాయ అనుకూలంగా ఉంది. చైనా, అమెరికాలు ప్రపంచ దేశాలకు అన్నం పెట్టలేవు. కానీ ప్రపంచానికి అన్నం పెట్టగల ఏకైక స్థితి భారతదేశంలో ఉన్నది. యాసంగిలో పత్తిని పండించవచ్చని నిరూపించిన రైతులు కూడా ఖమ్మం జిల్లాలోనే ఉన్నారు. కష్టపడి, సుఖపడి రైతులు ఖమ్మం జిల్లాలోనే ఉన్నారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులే రాబోయే రోజుల్లో భారతదేశంలో కీలకంగా కాబోతున్నాయి. శీతల గిడ్డంగుల నిర్మాణం కూడా రాబోయే రోజుల్లో చేపట్టబోతున్నాం. రూ. ఒక లక్ష 50వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను చేపట్టాం. రూ. 10.500కోట్లు ఉచిత కరెంటు కోసం రైతుల పక్షాన రాష్ట్రం చెల్లిస్తోంది. ఇప్పటి వరకు రూ. 58వేల కోట్లను రైతుబంధు ద్వారా రైతు ఖాతాలో జమ చేశాం. ఒక రైతు వాడే ఒక మోటార్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 75వేలు చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ రైతులను కేంద్రం ఇబ్బంది పెట్టాలని చూస్తే కేసీఆర్ నిలబడి ఉచిత కరెంటు ఇస్తున్నారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటే మిగతా రంగాలు, ప్రజలు బలంగా ఉంటారు. భారతదేవ పరిపాలను పక్కనపెట్టి మోడీ గుజరాత్ ఎన్నికలలో బీజీగా ఉన్నారు. ప్రధాన మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24గంటల ఉచిత కరెంట్ లేదు. బీజేపీ పాలిస్తున్న ఏ రాష్ట్రంలోనూ రైతులకు ఉచిత కరెంట లేదు. కేసీఆర్ విమర్శిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అభివృద్ధి జరగలేదు. ఎందుకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదు. తెలంగాణలో కోటి ఎకరాల భూములకు చేరేలా 8ఏళ్ళలో ప్రాజెక్టులను నిర్మించామన్నారు. 8ఏళ్ళుగా ప్రధానమంత్రి పదవిలో కొనసాగుతున్న మోడీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక 10వేల ఎకరాల సాగు చేసే ప్రాజెక్టు కట్టారా...? కట్టడానికి మీకు చేతకాదు.. కట్టిన వాటిమీద లేనిపోని ఆరోపణ చేస్తారా అని ఆరోపించారు. ప్రజలకు అన్నం పెట్టే అన్నదాతలను నిలబెట్టేంది. కేసీఆర్ అని ఎవ్వరు మర్చిపోద్దన్నారు. గతంలో రైతులను చంపి అవమానించారు... కానీ నేడు తెలంగాణ రైతులు సగర్వంగా జీవిస్తున్నారన్నారు. డిసెంబర్ నెలలో యాసంగి పంటు రైతుబందు సాయం అందిస్తామన్నారు. కరోనా పీడ వల్ల రుణమాఫీ పూర్తిగా చేసుకోలేకపోయామని, ఇన్ని చేసినా ముఖ్యమంత్రి ఒక్కరుణమాఫీ మాత్రం ఎందకు చేయకుండా ఉంటారని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి తీరుతాం. రైతులు అర్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతమ్, జడ్పీ చైర్మన్ కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీప్రసన్న, ఎంపీపీ గౌరి, జడ్పీటీసీ ప్రియాంక, రాష్ట్ర ఎండి జితేందర్‌రెడ్డి, ఖమ్మం మేనేజర్ కార్పొరేషన్ బానోత్ సుందర్‌లాల్, సర్పంచ్ గుడిపూడి శారద రామారావు, ఏడిఏలు అజ్మీర శ్రీనివాస్‌రావు,సరిత, ఏవోలు బలుసు సురేష్, భాస్కర్‌రావు, తారాదేవి, జేసీ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్నా..

**చంద్రుగొండ, నవంబర్ 25 – ప్రభాతవార్త:**

నెలలు గడుస్తున్న పంచాయతీకి రావాల్సిన స్టేట్ గవర్నమెంట్ కానీ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి నిధులు రావడం లేదు ఆ నిధు లు వచ్చే వరకు పంచాయతీలను పరిపాలించలేమంటూ మండల సర్పంచ్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనకు దిగిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలంలో 14 గ్రామ పంచాయతీల్లో ఉన్న సర్పంచ్‌లు శుక్రవా రం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు కూర్చొని గ్రామ పంచాయతీ నిధులు వచ్చే వరకు గ్రామ పంచాయతీల్లో ఏ పనులు చేయమని నిరసన తెలిపారు. నిధులు వచ్చే వరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో పనులు చేసేది లేదంటూ ముక్తకంఠంతో సర్పంచ్‌లు తెలిపారు. నిధులు విడుదల చేయాలంటూ అధికారుల ఒత్తిడి చేస్తున్నారంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పంచాయతీల్లో కొన్ని నెలల నరుంచి బిల్లులు పడక లక్షల రూపాయలు తెచ్చి పనులు చేస్తే ఇంట వరకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం పనులు చేయాలని ఉరుకులు పరుగులు పెట్టిస్తూ తీరా బిల్లులు రావడం లేదని అడిగితే నేనేం చేయాలి జిల్లా అధికారులు అడగండి అంటూ ముఖం చాటేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో డెవలప్‌మెంట్ పనులన్నీ సకాలంలోనే చేయాలంటూ తీవ్ర ఒత్తిడి గురి చేస్తున్నారు. మీరు ఏం చేస్తారు నాకు తెలియదు పనులు చేయకపోతే సోకాస్ నోటీసులు అంటూ మమ్మల్ని పంచాయతీ కార్యదర్శులు బెదిరిస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని మీడియా ముందు వాపోయారు. ఆఖరికి పంచాయతీ పారిశుధ్య వర్కర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతునర్నామని, ఆఖరికి ట్రాక్టర్లకు డీజిల్ పోయలేకపోతు న్నామంటూ చేసేదేమీ లేక చేతులు ఎత్తేశామన్నారు. మా పంచాయతీలలో బిల్లులు పడే వరకు పంచాయతీలో పారిశుధ్యంతో పాటు ఏ పనులు చేయబోమని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, వెంకటేశ్వర్లు బాలాజీ శాంతకుమారి, పార్వతి కుమారి, శివజ్యోతి, కాకా శ్రీను, సీత పాల్గొన్నారు.

**- ఎంపీడీవో అధికారినా లేక అధికార పార్టీ నాయకురాల :**

**గ్రామ సర్పంచ్ వినోద్, మండల సర్పంచ్‌ల ప్రధాన కార్యదర్శి**

చంద్రుగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో అధికారిణి అని మరిచిపోయే అధికార పార్టీ నాయకులు చెప్పినట్లుగా మండలాన్ని పరిపాలిస్తూ వారు చెప్పిన మాటలు విని మండలానిన బ్రష్టు పట్టిస్తున్నారని, చేయాల్సిన పనులు చేయకుండా వర్కు ఆర్డర్లు రాకుండానే పనులు చేయించి బిల్లులు రాక మండలంలో ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా మద్దుకూరు పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో చేయడం లేదంటే నాకు సెక్రటరీ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కావాలని అధికార పారీటన నాయకులు చెప్పిన మాటలు విని మండల అధికారిని అని మర్చిపోయి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ఎంపీడీవోపై జిల్లా ఉన్నతాధికారులు ఫిర్యాదు చేస్తామన్నారు.

# ఓటరుగా నమోదు చేయాలి

**కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, ప్రత్యేక క్యాంపులు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. యువతను ఓటరుగా నమోదు చేసేందుకు జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ నెల 26,27 తేదీల్లో, వచ్చేనెల 3,4 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అర్హులను ఓటరుగా నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పరిధిలో 1092 పోలింగ్ కేంద్రాల పరిధిలో 8,98,409 మంది ఓటర్లు ఉన్నారని, వీరిటో పాటు 729 మంది సర్వీసు ఓటర్లున్నట్లు చెప్పారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఎంతో విలువైందని, ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నూతన ఓటర్లు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియకు వచ్చిన ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో జాయింట్ సీఈవో రవికిరణన, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు గౌతమ్, వెంకటేశ్వర్లు, స్వర్ణలత, రత్నకల్యాణి, విజయకుమారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ మధుసూదన్‌రాజు, సహాయ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో

అందించి స్వామి వారి విశిష్టతను అర్చన స్వాములు దేవస్థాన సంబంధించిన చరిత్రను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శివాజీ, భద్రాచలం ఆర్డీవో రతకళ్యాణి, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దేవస్థానం పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# కంట తడి ఆరకుండానే..

కుమార్తె కృతిక లాంగ్ జంప్(10 సంవత్సరాల విభాగంలో) ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. 50 మీటర్ల రన్నింగ్‌లో రెండో స్థానం సాధించింది. డిసెంబర్ 5,6 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ మీట్‌కి శుక్రవారం జిల్లా స్థాయిలో సబ్ జూనియర్ జిల్లా స్థాయి సెలక్షన్స్, మీట్‌లో లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి సెలక్ట్ అయ్యింది.

# వ్యక్తిపై దాడి..తీవ్రగాయాలు

మణుగూరు రూరల్,నవంబర్ 25 ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనంపై వస్తున్న బిటిపిఎస్ కాంట్రాక్టర్‌పై కొంతమంది వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు హుస్సేన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం సుర్వారం గ్రామానికి చెందిన హుస్సేన్ మణుగూరు బిటిపిఎస్‌లో యాష్ కాంట్రాక్టర్‌గా విధులు నిర వ్వహిస్తున్నాడు. తన ఎదుగుదల చూసి ఓర్వలేక మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రి సమయంలో విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై మణుగూరు ఇంటికి వెళ్లుతున్న తనపై దారి మధ్యలో కాపు కాచి దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టి, దుర్భాషలాడారని,నువ్వ ఎక్కడినుండో వచ్చిన



వాడివి మేము లోకల్ మేము చెప్పింది వినాలి అంటూ.. తీవ్రంగా కొట్టడంతో బాధితుడికి ఒళ్ళంతా రక్తంతో తడిచి పోయింది. వారి నుంచి తప్పించుకొని హాస్పిటల్‌లో ప్రథమ చికిత్స చేయించుకొని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. తనపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బిటిపిఎస్ కాంట్రాక్టర్ హుస్సేన్ కోరుతున్నాడు.

## డయల్ యువర్ ఛైర్మెన్‌కు 31 వినతులు




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పట్టణంలోని వార్డులలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహించిన డయల్ యువర్ ఛైర్మెన్ కార్యక్రమానికి మొత్తం 31 మంది తమ సమస్యలను ఛైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం స్థానిక పురపాలక సమావేశ మందిరంలో నిర్వహించిన డయల్ యువర్ ఛైర్మెన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వినతులలో ముఖ్యంగా వార్డులలో ఫాగింగ్ చేపట్టి దోమలబెడద నివారించాలని, ఆసరా ఫించన్ కార్డు అందలేదని, కోతులు, కుక్కల బెడద తొలగించాలని, వార్డులలో పిచ్చిమొక్కలు ఉండటంతో పాములు, విషకీటకాలు ఇళ్లలోకి వస్తున్నాయని వెంటనే తొలగించాలని ఛైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా డయల్ యువర్ ఛైర్మెన్ కార్యమ్రాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. డయల్ యువర్ ఛైర్మెన్ కార్యక్రమానికి సహరిస్తున్న పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు. డయల్ యువర్ ఛైర్మెన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్ కటకం పద్మావతి, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విక్రయదారుడికి రూ.50వేల భారీ జరిమానా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్దగల దుఖాణంలో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు విక్రయిస్తున్న దుఖాణదారుడికి మున్సిపల్ కమిషనర్ అంకూశ్‌షావళి రూ.50వేల భారీ జరిమానాను విధించారు. ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేధించిందని ఈ విషయంపై పురపాలకంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఇప్పటికే పలువురికి జరిమానాలు సైతం విధించామని అన్నారు. కానీ కొంత మంది దుఖాణాదారులు నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు పురపాలకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టీంలు దుఖాణాల్లో ప్లాస్టిక్ విక్రయిస్తున్న వారిని నిశితంగా గమనించి వారిపై జరిమానాలు విధిస్తున్నామన్నారు. అందులో బాగంగానే ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న దుఖాణ యజమానికి రూ.50వేల జరిమానా విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకపై ఎవ్వరైనా నిబందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి రాధాకృష్ణ, అంజద్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రెండునాలుకల ధోరణివల్లే ఎఫ్ఆర్వో మృతి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు, ఫారెస్టు అధికారులకు మధ్య చిచ్చుపెడుతూ రెండు నాలుకల ధోరణిని అవలంభిస్తుందని అందులో బాగంగానే చంద్రుగొండ మండలంలో ఎఫ్ఆర్వో మృతికి దారితీసిందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి రాంచందర్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ పోడు సాగుదారులకు హక్కు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు ఫారెస్టు అధికారులతో ట్రెండ్ కొట్టిస్తుండటంతో గిరిజనులకు, ఫారెస్టు అధికారులకు మధ్య ఘర్షణలు నెలకొంటున్నాయని అన్నారు. ఒక వైపు పోడుసాగుదారులకు భరోసాను కల్పిస్తూనే మరో వైపు ఫారెస్టు అధికారులతో భూములను లాక్కోవాలంటూ ఆదేశాలు జారిచేస్తూ ఇరువురి మధ్య వైరమ్యాలు పెంచుతున్నారని ఈ క్రమంలోనే అనేక మంది పోడురైతులు ప్రాణాలను సైతం కోల్పోయారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం సైతం పోడుసాగుదారుల భూముల జోలికి వెళ్లలేదని కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద వైఖరివల్లే ఎఫ్ఆర్వో హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్వో హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తెలం గాణ ప్రజలు రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బొందపెడుతారని అన్నారు.

## బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోను ఇక నుంచి ఆధార్ నమోదు చేసుకోవచ్చని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం గోవిందరావు తెలిపారు. శుక్రవారం బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకే బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్‌కార్డులు, పుట్టిన తేదీలు, ఇంటినెంబర్ల మార్పు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఆధార్ కేంద్రం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేయడం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సబ్ డిఇజినల్ ఇంజనీర్ సునీల్‌కుమార్, సబ్‌డివిజన్ ఇంజినీరింగ్ మార్కెటింగ్ అధికారులు వి.వీరభద్రం, టి.ప్రసాద్, జేఈవో డి.వెంకటేశ్వర్‌రావు, ఫ్రాంచైజ్ మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నేడు ఇల్లెందుకు రానున్న మంత్రి పువ్వాడ

ఇల్లెందు, ప్రభాతవార్త :

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం ఇల్లెందు పట్టణానికి రానున్నారు. ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని తిలకించేందుకు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు పాఠశాలకు వచ్చి సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తారు. మంత్రి పువ్వాడతో పాటు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు హాజరు కానున్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్ అనిత



వైరా,నవంబర్25,ప్రభాతవార్త:

మున్సిపాలిటీలో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం మున్సిపాలిటీ పరిధలోని 5వ వార్డులో పారిశుద్ధ్య పనులను మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్ అనిత, వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని, ఈ డ్రైవ్ కార్యక్రమంలో భాగంఆ మున్సిపాల్ అధికారులు వార్డుల్లో జరిగే పనులను పరిశీలించి డ్రైనేజీలను శుభ్రపరచడం చెత్త మొక్కలను తొలగించడం చేపట్టడం జరుగుతుందనానసరు. ప్రతిఒక్కరూ పారిశుద్ధ్య సమస్యల పట్ల ఎక్కడైనా ఇబ్బంది కలిగితే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ఇన్స్‌పెక్టర్ చాపల వెంకటేశ్వర్లు, అంబడిపూడి మురళి, వెంకట్రావు, బొల్ల శ్రీనివాసరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గరికపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వైరారూరల్,నవంబర్25,ప్రభాతవార్త:

గరికపాడు సహకార సంఘ పరిధిలోని గరికపాడు, దాచాపురం, లింగన్నపేట ధాన్యం కొనుగోళ్ళ సెంటర్‌లను సంఘ అధ్యక్షులు అయిలూరి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చి రేటు ఏ గ్రేడ్ క్వింటాకు రూ.2060, కామన్ గ్రేడ్ రకానికి రూ.2040లు చొప్పున ఇచ్చే రేటు రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో అక్కిశెట్టి రామక్రిష్ణ, రైతు కన్వీనర్ గడిపూడి రామక్రిష్ణారావు, గరికపాడు , దాచాపురం సర్పంచ్‌లు జయరాజు, ఏలీషా, రైతులు మాగంటి తిరుమలరావు, హనుమంతరావు, రైతులు, సంఘ డైరెక్టర్ గోసు రాధాక్రిష్ణ, సంఘ సిబ్బంది, మండల పవన్, ఏఈవో సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడండి

పంచాయతీ కార్యదర్శి భూక్యా వెంకటేష్
కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు, బకాయిలను చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని కామేపల్లి మండలం తాళ్ళగూడెం పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ ప్రజలను కోరారు.ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్‌ల ఆదేశాల మేరకు సర్పంచ్ లకావత్ సునీత, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ,ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, వార్డు సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య భాగస్వామ్యంతో శుక్రవారం ఇంటి పన్నులను, బకాయిలను వసూలు చేశారు.లక్ష్యసాధన కోసం తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు పుచ్చకాయల ప్రభాకర్, పెరుగు వెంకటేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, SHILPA BHUTADA D/O DURGALAL, R/o. H.No: 2-2-2/3, Gandhi Chowk, Yellandu Mandal, Bhadradri Kothagudem District. My name was enterd in my old passport vide passport No: M1322768 is KHANDELWAL SHILPA. I want to change the surname on my passport to reflect my maternal surname i.e. BHUTADA for all the legal and practical purposes. My name on new passport : SHILPA BHUTADA.




## బిజేపీ పార్టీలోకి చేరికలు

భద్రాచలం, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీలోకి పట్టణంలోని జగదీష్‌కాలనీకు చెందిన 10 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా బిజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు కాషాయపు కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిఇందని, మా వంతు కృషిగా పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ పారీన టనియమాలను పాటిస్తూ పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, దేవరపల్లివంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జయరాజు, సీనియర్ నాయకులు పీ.సీ.కేశవ, దళిత మోర్చా మండల అధ్యక్షులు క్రాంతిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసీ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

**-పట్టణ కార్యదర్శి బల్లాసాయికుమార్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియూసీ పట్టణ కార్యదర్శి బి.సాయికుమార్ ఏఐటీయూసీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని కార్మికులకు అన్యాయం చేసి కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా విధించి కార్మికులకు మోసం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు రావలసిన హక్కులను సాధించుకున్న చట్టాలను సాధన కోసం ఈనెల 27, 28, 29 తేదీల్లో యాదగిరిగుట్టలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. 27న జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, గుంజ చెన్నకేశవ, రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరి క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో స్థానిక ముసలిమడుగు గ్రామంలో ఇంటి ఇంటికీ వెళ్లి జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కె.వెంటరమణ చేతుల మీదుగా ప్రారంభించి, దాదాపు 200 ఇళ్లకు బాగ్యులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డాక్టర్ టి.విజయ్‌కుమార్ మట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానీ గ్రామ పరిధిలో తగించడానికి రోటరీ ద్వాఆర తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని దాత అయిన ఎసీఎంఈ రాజుకి కృతజ్ఞతల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్‌బాషా, సాయిరామ్, ఖాదర్‌వలీ, వెన్సేస్, సబరిష్, గాయత్రీ, విద్యావాని, ఎసీఎంసీ కిరణ్‌కుమార్, అనిల్, కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం అవగాహన సదస్సు

**-సదస్సులో పాలొన్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లా కలెక్టర్ అనుదీప్**




బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, జాయింట్ కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల మొరంపల్లి బంజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్నికల అధికారి జిల్లా అధికారులను స్థానిక తహసిల్దార్ భగవాన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ బిఎల్‌వోకి ఎన్నికల కార్డు ఆధార్ అనుసంధానం ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఓటర్లు ఎంతమంది నమోదు వివరాలు అడిగి తెలుసుకన్నారు. కొత్త ఓట్ల నమోదు ఆధార్ అనుసంధానం ప్రక్రియ సాగుతుందని, స్థాని విఎల్‌వోలు ఎన్నికల అధికారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల ప్రక్రియ గురించి తెలుసుకోవాలని విద్యార్థులు పూర్తిగా ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే హక్కు మన దేశం ఇచ్చిందని, కొన్ని దేశాలతో పాటు మన దేశంలో కూడా ఓట్లు ప్రభుత్వాలు ఏర్పడే విధంగా మన దేశం మనదే ఇచ్చిందని పేర్కొన్నారు. ఇరువురు విద్యార్థులు తమ పాఠశాలలో ఎన్నికల ప్రక్రియ గురించి గాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే అటవీ శాఖ అధికారి మరణానికి కారణం -బిజేపీ



చర్ల, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల విషయంలో నిరుపేద ఆదివాసీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే చంద్రుగొండ అటవీ శాఖ అధికారి హత్యకు దారితీసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సత్యవతి ఆరోపించారు. చర్ల మండలంలోని తేగడ గ్రామంలో శుక్రవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు ఆదివాసీలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం వల్లనే అమాయక ఆదివాసీలు దాడులకు పాల్పడుతున్నారని, అటవీ అధికారి హత్య కూడా రెచ్చగొట్టే విధానం వల్లే జరిగిందని అన్నారు. దీనికి గిరిజనుల అండదండలతో మంత్రి పదవులు అనుభవిస్తూ గిరిజనులకు ఎటువంటి న్యాయం చేయలేకపోతున్నందుకు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార పార్టీ అధ్యక్షులుగా, ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న వ్యక్తి జిల్లాల్లోనే ఈ సంఘటన జరగడం సిగ్గుచేటని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం ఆదివాసీల పట్ల తన వైఖరి మార్చుకోవాలని, అమాయక ఆదివాసీలకు, భూమిలేని నిరుపేద ఆదివాసీలకు అందజేసి దాడులు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, మండల ప్రధాన కార్యదర్శిలు పొగాకు పూర్ణచంద్, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, కార్యదర్శి ఆలెం సమ్మయ్య, సీనియర్ నాయకులు సాధన లోకనాథం, సున్నం గంగరాజు, రాచకొండ అనిల్‌కుమార్, నాగేంద్రయ్య, తరుణ్‌రెడ్డి, ఎస్డీ యాకూబ్, హుస్సే దుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ఆత్మారాముని భూముల కోసం సర్వే

**-రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల సంయుక్త సర్వే**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన అన్యాక్రాంత భూముల కోసం రెవెన్యూ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సంయుక్త ఆద్వర్యంలో శుక్రవారం దబ్బనూతుల కొత్తూరు గ్రామం వద్ద భూముల సర్వే నిర్వహించారు. దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయానికి చెందిన సర్వే నెంబర్ 36/4లో సుమారు 49 ఎకరాల 45 సెంట్ల భూమి గత కొంతకాలంగా అన్యాక్రాంతమైంది. అట్టి భూములను గుర్తించి ఆ భూములు దేవాలయానికి చెందేలా అదికారులు చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం గ్రామస్తులు, హిందూ సంఘాలు ఉన్నతాధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకువెళ్ళారు. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ స్పందించి రెవెన్యూ శాఖ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి దేవాలయానికి చెందిన భూములను దేవాలయానికి చెందేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెండు పర్యాయాలు అధికారులు సర్వే నిమిత్తం దబ్బనూతులకొత్తూరు గ్రామం వెళ్లగా .. అక్కడ రైతులు అడ్డగించడంతో వెనుతిరిగారు. ఇదిలా ఉండగా శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉపకమీషనర్ వరంగల్, సహాయ కమీషనర్ ఖమ్మం ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, దుమ్ముగూడెం తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో సర్వే 36లో సర్వే నిర్వహించారు. సర్వే నెంబర్ 36లో ఉన్న భూమికి ఎర్రజెండాలతో హద్దులు నిర్ణయించారు. దేవాలయానికి చెందిన సర్వేనెంబర్ 36/4లో 43.45 సెంట్ల భూమిని గుర్తించుటకు తదుపరి చర్యలు చేపడతామని రెవెన్యూ అధికారులు తెలిపారు.ప్రస్తుతం 36 సర్వే నెంబర్ మొత్తం సర్వే నిర్వహించి ఎర్రజెండాలతో హద్దులు ఏర్పాటు చేశామని, సర్వేనెంబర్‌లో 36లో ఉన్న రైతులందరు తమ వద్ద ఉన్న ఆధారాలతో రెవెన్యూ అధికారులతో సంప్రదించాలని వారికి 10 రోజుల సమయం కేటాయించినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ విలేకర్లకు తెలిపారు.

**-అడుగులు ముందుకు**

ఇంతకాలం అన్యాక్రాంతమైన శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయానికి చెందిన భూముల్లో అధికారులు సర్వే నిర్వహించడంతో దేవాలయానికి చెందిన దేవుడికి దక్కే అవకాశాలు ఉన్నాయని, భక్తులు విశ్వాసంతో అన్నారు. దేవుడు మాన్యం దేవుడికి దక్కేలా అధికారులు చర్యలు తీసుకుని దేవాలయ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయ ఈవో జీ.సుదర్శన్, కార్యనిర్వహణాధికారి జీ.వేణుగోపాల్‌గుప్త, రెవెన్యూ సిబ్బంది, ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, సర్వేయర్‌లు నర్సయ్య, నవ్య, పలువురు విఆర్‌ఏలు, దబ్బనూతులకొత్తూరు గ్రామస్తులు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సిబ్బందికి సర్వీస్ రూల్స్ రూపొందించాలి

కామేపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త):



కేజీబీవీల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా టీపీటీఎఫ్ చేపట్టిన 3వ,దశ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎండి మునవ్వర్ అహ్మద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించి కేజీబీవీ సిబ్బందిని చైతన్య పరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బందికి సర్వీస్ రూల్స్ ను ప్రభుత్వం రూపొందించాలని, హాస్టల్ లో మ్యాట్రిన్స్ ను నియమించాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, మండల అధ్యక్షులు జి.విద్యాసాగర్, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 27న పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ



కామేపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త):

గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్టీయు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవుల అశోక్, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఇక్కడ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలో 589 గ్రామ పంచాయితీలలో సుమారు 2వేల మంది పైగా పారిశుద్ధ్య కార్మికులు వారితో పాటు నీటి సరఫరా విద్యుత్ లైన్ లో బిల్లు కలెక్టర్ తదితరులు పనిచేస్తున్నారని, వీరి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో వాళ్ళ వేతనాలపై పోరాటాలు నిర్వహించుకోవడానికి జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 27న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికసంఖ్యలో కార్మికులు హాజరైన సమావేశాన్ని విజయవంతంచేయాలని కోరారు., ఈ కార్యక్రమంలో నాయకులు వల్ల ఇసాక్, శీలపాక శేషయ్య, కన్నబోయిన హన్మంతు, పెరుగు శ్రీను, అజ్మీర భిక్షి, నరాటి నాగేశ్వరరావు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రమేష్‌కు ఘన సన్మానం

కామేపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త):

ప్రముఖ సామాజికవేత్త, వార్త సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్, ఉపేంద్ర దంపతులను శుక్రవారం క్రైస్తవ సోదరులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు,. రైతు నేస్తం పురస్కారాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రమేష్ స్వీకరించిన నేపథ్యంలో సింగరేణి విచారణ గురువులు ఫాదర్ రెవ.రెండ్.కనపర్తి ప్రకాష్ సారథ్యంలో క్రైస్తవ సోదరులు కామేపల్లి ఆర్సీ ఎం చర్చిలో ఘనంగా సన్మానించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, చిప్పలపల్లి పుల్లయ్య, మార్కపూడి రాంబాబు, బుట్టి ప్రభాకర్, శీలపాక శేషయ్య, చిలుముల ఆనందరావు, చిలుముల వీరబాబు, శీలపాక మహేష్, ఇలవరపు రాంబాబు, బన్నీ, మార్కు, చిలుముల భాగ్యమ్మ, వీరమ్మ, మాగంటి నాగమణి, నిరీష, చిప్పలపల్లి స్వరూప, మంగతాయి, అలివేలు, కీర్తి, కళ్యాణి, చిట్టి, శీలపాక, అప్పమ్మ, మాగంటి సందీప్, శీలపాక కురవమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ నాయకుడు వీరభద్రం మృతి

తిరుమలాయపాలెం, నవంబర్ 25, (ప్రభాతవార్త) :

కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై సుదీర్ఘ కాలం పాటు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో పనిచేసి కొంత కాలం క్రితం టీఆర్ఎస్ పార్టీలో చేరి మద్దినేని వీరభద్రం ప్రజలకు ఎన్నో సేవలు అందించాడు. కొంత కాలంగా అనారోగ్యానికి గురై తిరుమలాయపాలెంలోని ఆయన నివాసంలో శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచాడు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మద్దినేని వీరభద్రం రావూరి బుచ్చి రామయ్య, ఆళ్ళ సీతారామయ్య, చావా వెంకటేశ్వరరావు మోపిన జెండాను మద్దినేని వీరభద్రం భుజాన వేసుకొని సుదీర్ఘ కాలంపాటు సీపీఐ పార్టీలో పనిచేసి సొసైటీ డైరెక్టర్ గా వార్డు మెంబర్ గా రైతుబంధు కమిటీ మెంబర్ గా ఎన్నో పదవుల్లో ప్రజలకు సేవలందించి ప్రజల ప్రజా ప్రతినిధులు అధికారుల మన్ననలు పొందిన వీరభద్రం మృతి చెందటం ఎందరో కమ్యూనిస్టు టీఆర్ఎస్ నాయకుల హృదయాలను కాల్చివేసింది. ఆయన అంత్యక్రియలు తిరుమలాయ పాలెంలో శనివారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రామ సభలకు సహకరించాలి - ప్రత్యేకాధికారి - గైర్హాజరైన అటవీ అధికారులు




అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, (ప్రభాతవార్త)

పోడుభూముల సర్వేపై మండలంలో నిర్వహిస్తున్న గ్రామసభలకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకఅధికారి ( జిల్లా యస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి ) అనసూర్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మర్రిగూడెం, బుచ్చన్నగూడెం గ్రామాల్లో యఫ్.ఆర్సీ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ సడియం తిరుపతయ్య అధ్యక్షతన గ్రామసభలునిర్వహించారు. ఆయా గ్రామాల్లో పోడుభూముల కొరకు వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి సర్వేచేసిన వివరాలను గ్రామ సభలో చదివి వినిపించి తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభలకు అటవీ అధికారులు గైర్హాజరవటంతో వారు లేకుండా గ్రామ సభలు నిర్వహించటం ఏంటని కార్యదర్శిని గ్రామస్తులు నిలదీశారు. గ్రామస్తుల అభిప్రాయాలు, తీర్మాలకోసం గ్రామసభలు ఏర్పాటు చేశామని, తీర్మానాలను సంబంధిత అధికారులకుఅందజేస్తామని సర్దిచెప్పి గ్రామసభలను కొనసాగించారు. సమస్యలేమైనా ఉంటే గ్రామ సభల దృష్టికి తీసుకురావాలనిఅధికారులు కోరారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, (ప్రభాతవార్త)

మండల సర్వసభ్య సమావేశం యం.పి.పి సున్నం లలిత అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతువేదిక నందుశుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సగానికిపైగా అధికారులు గైర్హాజరవటంతో సాదాసీదాగా జరిగింది. సమావేశం ప్రార ంభానికి ముందు ఇటీవల హత్యకు గురైన చంద్రుగొండ ఫారెస్ట్ రేంజర్ చలమల శ్రీనివాసరావుచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు శాఖల అధికారులు జరిగిన అభివృద్ధి పనులను చదివి వినిపించారు. యాసంగి సీజన్ వచ్చినందున విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిని ప్రజాప్రతినిధులు కోరారు. యమ్మెల్యే నిధులతో ఏర్పాటుచేసిన సిసి రోడ్ల వివరాలను తెలుసుకోవటంతో పాటు మన ఊరు, మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని యం.పి.పి సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో యం.పి.డి.ఓ.రేవతి, జడ్పాటిసి లాలమ్మ, వైస్ యంపిపి రామారావు, యంపిటిసిలు, సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభకు సత్కారం

అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, (ప్రభాతవార్త)



మండలంలో అత్యవసర వాహనం (108) లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాలను జిల్లా కేంద్రంలోని 108 కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగులు ఈ.యం.టి కళాధర్, పైలెట్ శివకృష్ణలు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ లైఫ్ సేవియర్ అవార్డులను అందుకోవటం ఆనందంగా ఉందని, దీనికన్నా అత్యవసర పరిస్థితులలోరోగుల ప్రాణాలను కాపాడేందుకు తాము పడే తపన, అనంతరం వారు కోలుకోవటం ఆత్మసంతృప్తి నిస్తుందన్నారు.

## పోడు సాగుదారులందరికి పట్టాలు

కామేపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త):

పోడు భూముల సాగుదారులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో అనతి కాలంలోనే పట్టాలను అందజేయనుందని కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో పోడుభూముల సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరరావు, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, సాగుదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాల నిర్వహణ గ్రాంటులను విడుదల చేయండి

బోనకల్, నవంబర్ 25, (ప్రభాతవార్త) :

ప్రభుత్వ పాఠశాలలు తెరిచి 6నెలలు గడిచినప్పటికి ఇప్పటివరకు పాఠశాలలకు ఎటువంటి గ్రాంట్లు మంజూరు కాకపోవడం వలన పాఠశాలల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారంగా మారిందనీ ఈ సంక్షోభాన్ని నివారించాలంటే ప్రభుత్వం వెంటనే పాఠశాలల యొక్క గ్రాంట్లు విడుదల చేయ్యాలని ఉపాధ్యాయ సిబ్బంది యొక్క జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్, టీఎస్‌జీఎల్ఐ లోన్లు పీఆర్సీ ఏరియర్స్, సరెండర్ జీపీఎఫ్ లోన్లు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు, తదితర బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, అన్ని బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అదేవిదంగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించకుండా ఎఫ్ఎల్ఎన్ అమలు సాధ్యం కాదని, ఎఫ్ఎల్ఎన్ పై వేసిన టాస్క్‌పోర్స్ ఉత్తర్వులు వెంటనే వెనక్కి తీసుకోవాలని, యుటీఎఫ్ బోనకల్ మండల కమిటీ ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఎన్సీ ఆర్ చంద్రప్రసాద్, గోపాల్‌రావు, పి నర్సింహారావు, కె రమేష్, పపుల్లారావ్, కె భాగ్యలక్ష్మీ, టి లక్ష్మీ, శ్రీనివాసరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## లాయర్‌పై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు

సత్తుపల్లి, నవంబర్ 25, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పట్టణానికి చెందిన బి. శ్రీనివాస్‌నాయుడు అనే న్యాయవాదిపై దాడికి పాల్పడిన వారిపై సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్ఐ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని కల్లూరువు రోడ్డులో సర్వే నెంబర్ 84/అ లో 10 కుంటల విస్తీర్ణం గలభూమి విషయంలో పట్టా దారులకు అనుకూలంగా ఉన్నారని న్యాయవాది బి. శ్రీనివాస్ నాయుడు ఇంటిపై దాడి చేశారని లాయర్ పిర్యాధు మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో పట్టణానికి చెందిన నలుగురు వ్యక్తులు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## దళిత బంధు కన్వీనర్‌గా అశోక్ ఎన్నిక

ఖమ్మం రూరల్, నవంబర్ 25, (ప్రభాతవార్త) :



ఖమ్మం రూరల్ మండల రిపోర్టర్ బి అశోక్ (ప్రజాపక్షం)ను పాలేరు దళిత బంధు సాధన కమిట రూరల్ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కూసుమంచి మండల కేంద్రంలోని జెవీఆర్ జూనియర్ కళాశాలలో టీయుడబ్ల్యుజె (ఐజేయు) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. టీయుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా నాయకులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఐజేయు నాయకులు దళిత బందు సాధన కమిటీ జిల్లా కన్వినర్ కనకం సైతులు , మనం దినపత్రిక బ్యూరో నామ పురుషోత్తం, సూర్య దినపత్రిక బ్యూరో మేడి రమేష్, నియోజకవర్గ దళిత విలేకరులు అభినందించారు. అశోక్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని దళిత విలేకరులకు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా టీయుడబ్ల్యుజే (ఐజేయు) నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు నమోదుకు అవకాశం

అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, (ప్రభాతవార్త)

01.01.2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోవాలనితహశీల్దార్ భద్రకాళి శనివారం ఒక ప్రకటనలో కోరారు. నేడు అనగా నవంబరు 26, 27 తేదీలలో అన్ని పోలింగ్‌కేంద్రాలలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమంలో అర్హులైనప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవటంతో పాటు, ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే సంబందిత అధికారులకు ఆధారాలు ఇచ్చి సరిచేసుకోవాలని, ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.




# ఓటరు జాబితా తయారు చేయడంలో సిబ్బంది బాధ్యత చాలా విలువైంది

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

*కొత్తగూడెం, నవంబర్ 25 - ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమ ఓటుహక్కు ద్వారా పాలకులను ఎన్నుకునేందుకు తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతలు చాలా విలువైనదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ పాఠశాల, బూర్గంపాడు మండలం, ఎంపీ బంజరలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. మార్పులు, చేర్పులు తదితర వాటిని పరిశీలించారు. 17 సంవత్సరాలు దాటిన వ్యక్తులు కూడా భవిష్యత్తు ఓటర్లుగా నమోదు కావడానికి దరఖాస్తు చేసుకోవాలని, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. రానున్న సంవత్సరంలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ఆరోగ్యవంతమైన తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, అదనపు జాయింట్ సీఈవో రవికిశంకర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పోట్రు గౌతమ్, వెంకటేశ్వర్లు, రత్నకల్యాణి స్వీప్ నోడల్ అధికారి మధుసూదన్‌రాజు, తహసీల్దార్లు శ్రీనివాసయాదవ్, భగవాన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌కు సన్మానం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్‌గా షేక్ షఫీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఆయనను శాలువ కప్పి సన్మానించారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి అవలంభిస్తున్న నిరంకుశ పాలనను ప్రజలకు కళ్లకు కట్టినట్లు సోషల్ మీడియా ద్వారా తెలిసేలా చేస్తానని అన్నారు. నూకల రంగారావు, చాంద్‌పాషా, రాము నాయక్, దేవీలాల్, కొండెం వెంకన్నలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉండేది సీపీఐనే

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



అనాదిగా పేదల పక్షం వహిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడేది సీపీఐ ఒక్కటేనని జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని బర్లిపిట్, సన్యాసిబస్తీ సీపీఐ శాఖల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల నుంచి అందుతున్న ప్రతీ సంక్షేమ పథకం వెనుక సీపీఐ పోరాటం ఉందన్నారు. సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో పేదల దరిచేరేందుకు అనునిత్యం పోరాడుతున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజువారీ వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న సరైన గృహ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, పిడుగు శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, రాజు, రవీందర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కృషితో మత్స్య సంపద దినదినాభివృద్ధి చెందుతుంది

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*సుజాతనగర్, నవంబర్ 25 - ప్రభాతవార్త:*

మండలంలోని సింగభూపాలెం చెరువులో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద సుమారు రూ.7.50 లక్షల చేప పిల్లలను సింగభూపాలెం చెరువులో వందశాతం రాయితీపై ఉచిత చేప పిల్లల చెరువులో వదిలి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతగానో కృషిచేస్తున్నారని, మత్స్యకారులు కోసం వివిధ పథకాలను అందుబాటులో సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని, పట్టణాలకు ధీటుగా పల్లెలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ప్రజల దీవెనలు ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని అన్నారు. పట్టణాలకు ధీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సింగభూపాలెం చెరువు అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు.

– సీతంపేట బ్రిడ్జి పనులను, సుజాతనగర్‌లో రోడ్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సీతంపేట బ్రిడ్జి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వనమాకు స్థానిక గ్రామస్తులు ఆటో కార్మికులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి బ్రిడ్జి పనుల నాణ్యతపై కాంట్రాక్టర్‌ను, అధికారులను నిలదీశారు. బ్రిడ్జి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని పంచాయతీరాజ్ ఈఈ, డీఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ చేస్తున్న తప్పుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, కాంట్రాక్టర్‌ని వెంటనే బ్లాక్ లిస్టు పెట్టాలని, అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే అధికారులపైన కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వనమా రాఘవేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్‌లోని జయశంకర్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి 600 మంది బాలబాలికలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. వారికి కేటగిరీల వారిగా 10, 12, 14 సంవత్సరాల వారికి 100, 200, 400, 600 మీటర్ల రన్ రేస్‌తో పాటు షాట్‌పుట్, లాంగ్‌జంప్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాజశేఖర్, సాగర్, శ్రీనివాసరెడ్డి, ఆదినారాయణ, అశోక్, మహేష్, వినయ్, రమేష్, చిన్ని, వెంకన్న, కోచులు, మల్లికార్జున్, నాగేందర్, హన్మంతు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

*చంద్రుగొండ, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభల గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కు మార్ మాట్లాడుతూ... డిసెంబర్ 13 నుంచి 16వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో 17వ అఖిలభారత మహాసభలు జరగనున్నాయని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఏశంలోనే 50 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉందని, లాఠీలు, తూటాలు, ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని అనేక విద్యారంగంలోని సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వో హత్యను ముక్తకంఠంతో ఖండించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**- శ్రీనివాసరావుకు ఘన నివాళులు**

**- మృతికి సంతాపంగా సర్వసభ్య సమావేశం వాయిదా**

*చంద్రుగొండ, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ ఎఫ్ఆర్‌వో చలమల శ్రీనివాసరావు హత్యను సర్వసభ్య సమావేశం సాక్షిగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ముక్తకంఠంతో ఖండించారు. శుక్రవారం ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల క్రితం వలస గొత్తికోయల చేతిలో దారుణహత్యకు గురైన రేంజర్ శ్రీనివాసరావు హత్యను ముక్తకంఠంతో ఖండిస్తూ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. అనంతరం సంస్మరణ సభను ఏర్పాటు చేసి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగం కత్తి మీద సాములా తయారైందని, ఓ వైపు ప్రభుత్వం టార్గెట్ల పేరుతో ఒత్తిళ్లు, మరోవైపు గ్రామాల్లో ప్రజల నుంచి ఒత్తిళ్లు తట్టుకోని ఉద్యోగాలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన అధికారులం క్షణికావేశాల వల్ల హత్యలకు గురి కావడం, ఒకందుకు భయాందోళనలు కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ఓ మంచి అధికారిని మండల ప్రజలు కోల్పోవడం బాధ కలిగిస్తుందన్నారు. ఎక్కడి నుంచో తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చిన ఛత్తీస్‌గఢ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన గొత్తి కోయలు అధికారిపై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి చంపడం హేయమైన చర్య అన్నారు. ఎంపీపీ బానోత్ పార్వతి, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీడీవో అన్నపూర్ణ, సీనియర్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకట నారాయణ, ఎంపీటీసీలు దారా వెంకటేశ్వ రరావు, లంకా విజయలక్ష్మీ, సంగొండి వెంకట కుమారి, గుగులోత్ మీనా, సర్పంచ్‌లు రణ్యా, వినోద్, వెంకట శ్వర్లు, లక్ష్మీపతి, శ్రీనివాస్, బాలాజీ, పార్వతి, కుమారి, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన షేక్ తమన్నా

*చంద్రుగొండ, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



సత్యసాయి సేవా సమితి రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నాడు జరిగిన వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో మానవసేవయే మాధవ సేవ అనే అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో చంద్రుగొండ హైస్కూల్ విద్యార్థిని షేక్ తమన్నా ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ బహుమతిని సత్యసాయి సేవా సమితి కొత్తగూడెం ఆధ్వర్యంలో విద్యార్థినికి అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# టోర్నమెంట్స్ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- ఐటీడీఏ పీవో గౌతమ్**

*పాల్వంచ, నవంబర్ 25 - ప్రభాతవార్త:* గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు సజావుగా జరిగేలా సంబంధిత బాధ్యతలు అప్పగించిన అధికారులు సిబ్బంది సమన్వయంతో ఉండి విజయవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏపీవో గౌతమ్ పోట్రు అన్నారు. శుక్రవారం కిన్నెరసానిలోని క్రీడా పాఠశాల సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి సలహాలు, సూచనలు చేశారు. ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు ఐదు సార్లు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగాయని, ఆరవసారి



జిల్లాలోని కిన్నెరసాని క్రీడా పాఠశాలలో, పాల్వంచలో నిర్వహిస్తున్నందున క్రీడాకారులకు గాని వారి వెంట వచ్చే అధికారులకు కోచ్‌లకు, పీడీ, పీఈటీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సొంత బంధువుల్లా చూసుకునే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించి వారు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని తిరిగి వారి గమ్యస్థానాలకు చేరే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, అందుకు తగినట్లు మనమంతరం కలిసి కట్టుగా ఉండి ఈ క్రీడలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యూవోలు ఉదయం నుంచి విద్యార్థుల బాగోగులు చూడాలని గ్రౌండ్ విషయంలో కానీ కరెంట్ సమస్య లైటింగ్ సమస్య ఏది ఉన్న వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలని సూచించారు. డీడీ ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఖమ్మం డీటీడీవో కృష్ణా నాయక్, క్రీడల అధికారి వీరు నాయక్, అధికారులు పాల్గొన్నారు.




## మండలంలో జెడ్పీ సీఈవో పర్యటన

*చుంచుపల్లి, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



మండలంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పురస్కరించుకొని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో విద్యాలత పర్యటించారు. రాంపురం గ్రామంలో పర్యటించి తెలంగాణ క్రీడా ప్రాంగణం, బీపీపీవీ పార్కు, మిషన్ భగీరథ మంచినీళ్ల ట్యాంకులను పరిశీలించారు. తరువాత ధన్వాద్ పంచాయతీ క్రీడా ప్రాంగణం, వెంకటేశ్వర కాలనీ క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆమె వెంట ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, రాంపురం సర్పంచ్ పద్దం వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి వసంత పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు గొల్లగూడెం శివాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. మాచర్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీరు వృధా చేయకుండా ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి: కొత్వాల

*పాల్వంచ, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని, కలుషిత నీటి వల్ల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ బీసీఎం రోడ్‌లో రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద, రాయల్ పాన్‌షాప్ వద్ద పైప్‌లైన్‌లు పగిలి, నీరు కాల్వల లాగా వృధాగా పోవడాన్ని కొత్వాల పరిశీలించారు. వెంటనే నీటి సరఫరా విభాగం ఏఈ రాజేష్‌ను, వాటర్ సప్లై ఆపరేటర్‌ను పిలిపించి నీటి వృధాను చూపించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణాల వల్ల మున్సిపల్ పైప్‌లైన్లు పగిలి నీరు వృధాగా పోతుందని, నీరు లీక్ అవడం వల్ల కలుషిత నీరు ప్రజలకు చేరుతుందన్నారు. మునిసిపల్ ఏఈ రాజేష్, వాటర్ సప్లై ఆపరేటర్లు అక్బర్, ప్రసాద్ త్రివేద్, యూసుబ్, జానీ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన 108 సిబ్బంది

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 - ప్రభాతవార్త:* జిల్లాలోని 108 అంబులెన్సుల్లో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బంది ఈఎంటీ కనపర్తి కళాధర్, పైలెట్ కే.శివకృష్ణలకు జిల్లా ఉత్తమ లైఫ్ సీనియర్ అవార్డు లభించింది. ఈ మేరకు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ చేతుల మీదుగా అందించారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.



## ఎఫ్ఆర్‌వో హత్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 25 - ప్రభాతవార్త:* జిల్లాలోని చంద్రుగొండ ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఎన్డీ జిల్లా నాయకుడు కందగట్ల సురేందర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలకాలంలో పోడు సమస్యని పరిష్కరించలేకపోయిందని, సబ్ కమిటీలు,సర్వేలు, కూర్చి వేసుకొని దగ్గరుండి పట్టాలు ఇప్పిస్తామని, అసెంబ్లీ సాక్షిగా ప్రగల్భాలు పలికిన కేసీఆర్, మాయమాటలు, మోసకారి, టక్కరి మాటలు, ఆచరణకి నోచుకోలేదన్నారు. వాగ్దానాలతో కాలం వెళ్లదీస్తున్నాయని ఆరోపించారు.

## స్పెషల్ గ్రాంట్ నిధులపై సమీక్ష

*చుంచుపల్లి, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాదావత్ శాంతి అధ్యక్షతన ఎంపీటీసీల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు., ఈ మీటింగ్‌లో స్పెషల్ గ్రాంట్ నిధుల గురించి చర్చించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో రమేష్, ఏఈ నాగేందర్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు ఆరీఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ ఎన్నికల గురించి సమావేశం

*పాల్వంచ, నవంబర్ 25 - ప్రభాతవార్త:* వాసవీ క్లబ్, వనిత క్లబ్ కమిటీ ఎన్నికల గురించి శుక్రవారం వాసవీ క్లబ్ జిల్లా సెక్రటరీ చలువాది ప్రకాష్ ఇంటి వద్ద మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో వాసవీ క్లబ్ అధ్యక్షుడు జూలూరి మల్లేష్, కార్యదర్శులు గూడెపు శ్రీనివాస్, ట్రెజరర్ ఆరెంజ్ ఉమా, వనిత వాసవీ క్లబ్ అధ్యక్షులు జూలూరి మణి, కొత్తగుండ్ల తేజ, పసుమర్తి నిర్మల ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, తాటికొండ సురేష్, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్, ఉప్పల వెంకటేశ్వర్లు, దారా నరసింహా రావు, కొప్పరపు వీరబాబు, వంకధార ఇందిరా, పద్మజ పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, నవంబర్ 25 - ప్రభాతవార్త:* సూర్యాపేటలో శనివారం జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఇఫ్టూ అనుబంధం రాష్ట్ర నాయకుడు ఏదులాపురం గోపాలరావు, జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల నర్సింహారావులు కోరారు. మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామంలో శుక్రవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. 10 కోట్ల మంది భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికులు, తాపీ మేస్త్రీ, నిర్మాణ, కూలీ, ఎలక్ట్రీషియన్, పెయింటర్, ప్లంబర్, కార్పెంటర్, బ్రతుకులు కదు



దయనీయంగా ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక లక్షలాది కార్మికులు రాష్ట్ర రాజధానులనరు, ఇతర నగరాలకు వలస పోతున్నారని, పని ప్రదేశాల్లో ప్రమాదకర పరిస్థితుల్లో మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, పెళ్లి కానుక, డెలివరీ సహాయాన్ని రూ.30 వేల నుంచి రూ.1లక్షకు పెంచాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన నిర్మాణ రంగ కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, నరేష్, ఉపేందర్, నరసింహారావు, కృష్ణ పాల్గొన్నారు.

# 'వైజ్ఞానిక ప్రదర్శన' విద్యుర్థుల్లో నూతనోత్సాహం

**-వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించేందుకు బారులు తీరిన విద్యార్థులు**

**-రెండవ రోజు క్విజ్, సెమినార్‌లను నిర్వహించిన అధికారులు**

**-సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదభరితంగా సైన్స్‌ఫేర్**




*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.. ప్రయోగాలను చేసిన విద్యార్థులతో పాటు వాటిని వీక్షించేందుకు వచ్చిన విద్యార్థులతో పట్టణంలోని సింగరేణి పాఠశాల అబ్దుల్ కలామ్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది..వైజ్ఞానిక ప్రదర్శనలో బాగంగా జిల్లాలోని నలుమూలల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను విద్యార్థులు ఎంతో శ్రద్దగా తిలకించారు.



వివిధ అంశాలపై వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలతో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా చూడటంతో పాటు వాటిని తెలుసుకునేందుకు సైతం ఉత్సుకతను చూపించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన తమకెంతో నచ్చిందని వైజ్ఞానిక ప్రదర్శనలో చూసిన అనేక అంశాలు తమ పాఠ్యాంశాలలో ఉన్నప్పటికీ వాటిని ప్రయోగాత్మకంగా తిలకించడం వల్ల తమకు ఎంతగానో దోహదపడు తాయని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఉపాధ్యాయులు సైతం అభిప్రాయం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో చెప్పడం కంటే వాటిని ప్రయోగాత్మకంగా వివరించినప్పుడే ఎవ్వటికీ గుర్తుపెట్టుకుంటారని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో అనేక అంశాలను చిన్న చిన్న పరికరాలతో ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చునే విషయాన్ని నేడు చూసామని పలువురు విద్యార్థులు తెలిపారు.



**-క్విజ్, సెమినార్‌ల నిర్వహణ**

వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు రెండవ రోజు విద్యార్థులకు సైన్స్‌కు సంబందించిన శాస్త్రవేత్తలు, సైన్స్‌కు సంబందించిన పలు అంశాలపై మొత్తం 25 ప్రశ్నలతో కూడిన పోటీని నిర్వహించారు. అంతే కాకుండా సైన్స్‌పై సెమినార్‌ను సైతం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

**-ప్రయోగాలను క్షణ్ణంగా పరిశీలించిన న్యాయనిర్ణేతలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాదికారి సోమశేఖరశర్మ రెండవ రోజు వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను స్వయంగా పరిశీలించారు. అంతేకాకుండా విద్యార్థుల ద్వారా వాటి యొక్క పనితీరును, ఏవిధంగా రూపొందించారనే అంశాలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఇటువంటి సైన్స్ ఫేర్‌లను నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. ఇల్లెందు వేదికగా ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రోజులపాటు ఎంతో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరగనుందని ఇప్పటికే ప్రయోగాలకు సంబందించి న్యాయనిర్ణేతలు థీమ్‌ల వారీగా మార్కులను సైతం వేశారని శనివారం వాటి ఫలితాలు వెలువడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్, సింగరేణి యాజమాన్యం ఎంతో సహాయసహకారాలను అందించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇల్లెందులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

**- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్**

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 25 - ప్రభాతవార్త:* పెండింగ్‌లో ఉన్న కేసులసత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో అన్ని పోలీస్ స్టేషనర్లలో పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో కింది స్థాయి సిబ్బందిని



ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 24/7 బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం రోడ్లపై తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీఈ కెమేరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. జిల్లాలో వర్టికల్స్ వారీగా ప్రతిభను గుర్తించి అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరామ్, ఎస్‌బీ సీఐ స్వామి, డీసీఆర్‌బీ సీఐ ఉపేందర్, జిల్లాలోని ఇతర పోలీసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్దమైన జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ హాల్



*కొత్తగూడెం లీగల్, నవంబర్ 25 - ప్రభాతవార్త:* జిల్లా కోర్టు భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్‌ను శనివారం ప్రారంభోత్సవం చేయనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా పోర్టు పోలియో జడ్జి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి ఈ కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలోని జ్యుడీషియల్ ఆఫీసర్స్ అందరితో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం ఏడు గంటలకు జిల్లా పోర్టు పోలియో జడ్జితో పాటు హైకోర్టు న్యాయమూర్తులు భీమాపక నగేషన, కార్థూ శరత్‌లకు ఘన సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను భాగం మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సాధిక్‌పాషా, లైబ్రేరియన్ సెక్రటరీ ఆర్తీ మక్కడ్, గాదె సునందలు పాల్గొన్నారు.

## పాల్వంచ ఏఎస్సైని అభినందించిన ఎస్పీ

*పాల్వంచ క్రైం, నవంబర్ 25 - ప్రభాతవార్త:* విదుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న పాల్వంచ పట్టణ ఏఎస్సై ప్రసాద్‌కి ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ వినీత్ అందించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ నాగరాజు, పట్టణ ఎస్సైలు నరేష్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



# ప్రతినిమిషం ఎంతో విలువైనది

**- యంత్ర సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- మణుగూరు ఏరియాలో మూడు భారీ ఎస్కార్ట్‌లను ప్రారంభించిన జీఎం వెంకటేశ్వరరెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:* పనిగంటల్లో ప్రతినిమిషం ఎంతో విలువైనదని, యంత్రాల వినియోగాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నందు మూడు భారీ ఎస్కార్ట్ యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు ధీటుగా నిలబడాలంటే అందరం సమిష్టిగా పనిచేయాలన్నారు. సంస్థను అభివృద్ధి పథంలో నడిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలన్నారు. కార్మికులు, సూపర్వేజర్లు, అధికారులు అనే తేడా లేకుండా రక్షణతో కూడిన డిమాండ్‌కు తగ్గ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏఎస్‌వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ప్రాజెక్టు మేనేజర్ ఎం.రాముడు, ఎస్ఈ రాజశేఖర్, గని అధికారులు శ్రీనివాసరావు, రాంబాబు, లింగబాబు, ఎండీ మదార్‌సాహెబ్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హత్య అమానవీయం

## మాజీ పీసీసీ అధ్యక్షులు

## వి హన్మంతరావు

*రఘునాథపాలెం, నవంబర్ 25, ప్రభాతవార్త :*

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు హత్య చాలా బాధాకరమని మాజీ పార్లమెంట్ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు వి హన్మంతరావు శుక్రవారం విచారం వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌తో కలిసి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు హత్య ప్రభుత్వ హత్య అని అన్నారు. పోడు సమస్యపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం మూలంగానే నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. స్దానికంగా ఉన్న అదికార పార్టీ నేతలే తాము అండగా ఉంటామని చెప్పి గిరిజనులతో దాడులు చేయిస్తున్నారని అన్నారు. 2006లోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములు గిరిజనుల హక్కు అని నిర్ణయం



తీసుకుందని, దానికి సంబంధించి జీవో కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో పోడు భూముల గురించి తియ్యగా మాట్లాడి ఫారెస్ట్ అధికారులనేమో అడువులను రక్షింవంచాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారన్నారు. పోడు వివాదంపై కేసీఆర్ తీరు దూడను వదిలి, గేదేని ఎగదొలినట్లు ఉందని మండిపడ్డారు. ఇకనైనా పోడు సమస్య పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎంతో మంది ఫారెస్ట్ అధికారులు ప్రాణాలు కోల్పోవాల్సి ఉంటుందని అన్నారు. అంతే కాకుండా శ్రీనివాసరావు కుటుంబానికి రూ. కోటి ఎక్స్గ్రేషియా ప్రకటించి గెజిటడ్ ఆఫీసర్ హోదా కలిగిన ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో కాంగ్రెస్ మండల నాయకులు బాలాజీ నివాసంలో లంచ్ చేసి వెళ్లారు. ఈ సందర్భంగా హన్మంతరావు రేజర్ సతీమణి బాగ్యలక్ష్మీ, యశ్వత్, కుమార్తె కృతికలను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, బెల్లం శ్రీనివాస్, సూర్యనారాయణ, కిలారు వెంకటరమణ, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు అబ్బాస్, సయ్యద్ మహ్మద్, ఎస్‌కె గనీ, పెరం యశ్వంత్, సూరంశెట్టి వేణు, రఘునాథపాలటెం మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, కొంటేముక్కుల నాగేశ్వరరావు, కోటేరు నర్సీ రెడ్డి, ఎంపీటీసీ తేజావత్ వెంకన్న, ఈర్లపూడి గ్రామ సర్పంచ్ దేవ్‌సింగ్, జోనాబోయిన పాపయ్య, ఆలస్యం సూరయ్య, నూనావత్ హరిసింగ్, పావురాల వెంకన్న, లక్పతి, భూక్యా వెంకన్న, అంగోత్ వెంకన్న, మంగిలాల్, చలమల రామారావు, నర్సింహా, బానోత్ దశరథ్, రవి, విజయ్, లోకేస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యమే ఉంటే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు

## హార్వెస్ట్ పాఠశాలలో పర్సనాలిటీ

## డవలప్‌మెంట్ ట్రైనర్ సుధీర్‌సంద్ర

*ఖమ్మం (విద్యావిభాగం), నవంబర్ 25, ప్రభాతవార్త :*



నేడు హార్వేస్ట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పర్సనాలిటీ డవలప్‌మెంట్ ట్రైనర్ సుధీర్‌కుమార్ సంద్ర పాల్గొని ఆత్మవిశ్వాసం ఉంటే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఏకాగ్రత పెంచుకోవడం ఏలా, చదువుకునేటప్పుడు తీసుకోవాల్సిన మెళకువలు, ఇష్టంగా చదవడం ఏలా అనే అంశాలను సుధీర్ సంద్ర విద్యార్థులకు నేర్పారు. ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి మాట్లాడుతూ.... మన ఆలోచనా విధానాలే మన గెలుపునకు పునాది అని అన్నారు. ఇటీవల అస్సాం రాష్ట్రం అథ్లేటిక్ అసోసియేషన్ వారు గుహాటీలో నిర్వహించిన 37వ జాతీయ జూనియర్ అథ్లేటిక్ పోటీల్లో 60మీటర్ల పరుగుపందెంలో ఉతనతమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ బి వైశాలిని, శిక్షణ ఇచ్చిన గౌస్‌పాషాని ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సుప్రీం కీలక తీర్పు

## తిట్టినా బెదిరించినా జరిమానా

## 5ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

*రఘునాథపాలెం, నవంబర్ 25, ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్య వ్యవస్ధలో జర్నలిస్టులు మూలస్థబాలని, విధి నిర్వహణలో తిట్టినా... బెదిరించినా, చట్టరిత్యా కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించబడుతుందని సుప్రీం కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. ఈ మేరకు తీర్పుతో పలువురు జర్నలిస్టులు ఏలాంటి భయాందోళనకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తీర్పులో వెల్లడించింది. నిర్భయంగా స్వేచ్ఛ హక్కులకు ఏలాంటి భగం కలగకుండా వర్కింగ్ జర్నలిస్టులు ప్రాతికేయులను బెదిరించిన సందర్భాలలో అత్యున్నత న్యాయ స్దానం ఇలాంటి తీర్పును ఇవ్వడం జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు ప్రజలకు వాస్తవ సమాచారం అందించే తరుణంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# యువతే దేశ భవిష్యత్తు - ఎస్‌బీఐటీ ఇన్‌స్పైర్ 2022లో జేడీ లక్ష్మీనారాయణ

*ఖమ్మం (విద్యావిభాగం), నవంబర్ 2, ప్రభాతవార్త :*

స్థానిక ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఇన్‌స్పైర్ 2022లో భాగంగా జరిగిన 2వ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, మెటీవేటర్ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... భారతదేశ భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు యువత నించే ఆరంభం కావాలని తెలిపారు. అదే విధంగా కొంత మంది సామాన్య యువకుల ఆలోచనలు, ఆవిష్కరణల నుంచే రూపొందిన జోమోటో అండ్ రెడ్‌బస్ అనే యాప్‌ను ఎంతగానో పేరుగాంచా యని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిధులను కళాశాల చైర్మన్ కృష్ణ మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. 2022-23 విద్యా సంవత్సరంలో భాగంగా టీసీఎస్‌లో ఉద్యోగాలు పొందిన 8మంది ఎస్‌బిఐటీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుదార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్, డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ జి సుభాష్‌చందర్, జి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.




# ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల విచారణ

*కార్పొరేషన్ ప్రభాతవార్త :*



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహించారు. ఒక్క వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రయివేటుగా ముగ్గురు ఉద్యోగు లను నియమించుకొని వారికి నగరపాలక సంస్థ ద్వారా జీతాలు చెల్లిచడంపై వరంగల్‌లోని విజిలెన్స్ అధికారులు ఫిర్యాదులు అందాయి. ఆ మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయం వచ్చిన విజిలెన్స్ అధికారులు నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ కార్యాలయం అధికారులు పిలిపించి విచారణ నిర్వహించారు. ప్రయివేటు ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని విజిలెన్స్ అదికారులు తెలిపారు.




# కుట్టుమిషన్‌లు పంపిణీ

*ఖమ్మం, నవంబర్ 25, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరం 4వ డివిజన్‌కు చెందిన ఆశిష్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3నెలలపాటు ఉచిత శిక్షణ అనంతరం శిక్షకులందరికి 12మంది సభ్యులకు ఉచితంగా అందిస్తున్న కుట్టుమిషన్ వీడీయోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. మహిళలు ఏలాంటి రంగాల్లో శిఓణ ఇచ్చి వారికి జీవనోపాధి అందిస్తున్న ఆశిష్ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఐ ఆశీర్వాదంని మంత్రి పువ్వాడ అభినందించారు. అనంతరం కుట్టు మిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సంస్థ తరుపున మంజూరు చేసిన సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు బిక్షం, జోగుపర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 41వ డివిజన్‌లో ఉచిత మందుల పంపిణీ

*కార్పొరేషన్ ప్రభాతవార్త :*

నగరంలో 41వ డివిజన్ చెరువుబజార్‌లో కార్పొరేటర్‌కర్నాటి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కర్నాటి కృష్ణ మాట్లాడుతూ...ఆరోగ్య తెలంగాణ తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిండం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెరువుబజార్‌లో గల నిరుపేదలకు కేసీఆర్ ఎన్‌సీడీ మందుల కిట్‌ను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంగోపమ్మ, ఆశావర్కర్స్ వెంకటనర్సమ్మ, దుర్గ,సూపర్‌వైజర్ ప్రాన్సిసమ్మ తదితరులు పాల్గొన్నార.



# నేటి నుంచి ప్రత్యేక నూతన ఓటరు నమోదు కార్యక్రమం: కలెక్టర్

*కొత్తగూడెం, నవంబర్ 25 - ప్రభాతవార్త:*

ప్రత్యేక ఓటరు నమోదు జాబితా సవరణ, నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26, 27 తేదీలతో పాటు డిసెంబర్ 3,4 తేదీల్లో బూత్‌స్థాయి అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. ప్రత్యేక క్యాంపులు నిర్వహణపై శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ ఓటరు తన పేరు ఓటరు జాబితాలో నమోదు కాబడింది లేనిది పరిశీలన చేసుకోవాలని ఆయన చెప్పారు., ఓటరు జాబితాలో నమోదు కాకపోతే ఫారం 6 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు ధరఖాస్తు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఆర్డీవో స్వర్ణలత, ఎస్‌డీసీ విజయ కుమారి, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.




# గ్రామస్థాయిలో బూత్ కమిటీలే కీలకం

**- దామరతోగు బూత్‌కమిటీ ఇన్‌చార్జిగా ప్రభుత్వవిప్ రేగా**

**- 241 బూత్ కమిటీలకు ఇన్‌చార్జిల నియామకం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:*

గ్రామస్థాయిలో బూత్‌కమిటీల పాత్ర కీలకంగా ఉండాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు గిరిజన భవన్‌లో నిర్వహించిన టీఆర్ఎస్‌పార్టీ పినపాక నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో బూత్‌కమిటీల ఇన్‌చార్జిలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి బూత్‌కమిటీ సభ్యులందరూ ప్రజలతో మమేకం కావాలన్నారు. సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను ముందుంటానని భరోసానిచ్చారు. తొలుత ఆయన పినపాక నియోజకవర్గంలోని 241 బూత్‌లకు ఇన్‌చార్జిలను నియమించి దిశానిర్దేశం చేశారు. గుండాల మండలం దామరతోగు బూత్‌కమిటీ ఇన్‌చార్జిగా రేగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రతి మండలంలో ప్రతిబూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు జరపాలన్నారు. ప్రజల్లో తిరుగుతూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలన్నారు.



నియోజకవర్గంలోని 800గ్రామాల్లో ప్రతి గ్రామానికి రెండు క్రికెట్‌కిట్లు, రెండు వాలీబాల్ కిట్లు అందజేసేందుకు పంజాబ్‌లో తయారుచేయిస్తున్నట్లు నూతన సంవత్సరం సందర్భంగా జనవరిలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు, పరుషులకు ఆటలపోటీలు, సాంస్కృతిక, జానపద పోటీలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం, పినపాక మండలాల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌పార్టీలో చేరికలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన వివిధపార్టీల వారు సుమారు 60కుటుంబాలు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో టీఆర్ఎస్‌పార్టీలో చేరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పినపాక మండలానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్‌భారత్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:*

మణుగూరు ఆర్టీసీడిపో నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం స్వచ్‌భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీడిపో పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, డిపో మేనేజర్ టి.స్వామి, మణుగూరు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లారిశెట్టి హరిబాబు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, నాగేశ్వరరావు, ఆర్టీసీ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యపరీక్షలు అభినందనీయం

**- మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:*



ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యపరీక్షలు నిర్వహించడం అభినందనీయమని మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు అన్నారు. మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్‌క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి రికార్డు రూపంలో భద్రపరచడం అభినందించాల్సిన విషయమన్నారు. క్యాంపులో ప్రతిఒక్క ఉద్యోగి తమ రక్తనమూనాలు ఇచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ టి.స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులకు 17రకాల రక్తపరీక్షలు నిర్వహించి రికార్డు రూపంలో భద్రపరిచి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని పరీక్షించడం జరుగుతుందన్నారు. మణుగూరు డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమ ఆధార్‌కార్డు చూపించి రక్తపరీక్షలకు హాజరుకావాల్సిందిగా ఆయన సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించాలి

**- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, కలెక్టర్‌కు వినతి**

*కొత్తగూడెం, నవంబర్ 25 - ప్రభాతవార్త:*



జిల్లాలోని చంద్రుగొండ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు గొత్తికోయల నాటు కొడవళ్లు, కత్తుల దాడితో హత్య చేసిన విషయంపై అటవీ అధికారులు, ఉద్యోగులు నిరసన తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బందికి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హత్యచేసిన దుండగులను ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపి వెంటనే కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వలసవచ్చి అక్రమంగా అడవులను ధ్వంసం చేస్తున్న గొత్తికోయలను అడవుల నుంచి బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీశాఖ ఉదోయగుల భద్రత, ప్రాణ రక్షణ కోసం వెఫన్స్‌తో పాటు ప్రతీ రేంజి పరిధికి ఐదుగురు సీఆర్‌పీఎఫ్, టీఎస్ఎస్‌పీ వారిని నియమించాలని కోరారు. కొత్తగా పోడు చేసే వారిపై పీడీ యాక్టుకు అనుమతివ్వాలని కోరారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారుల సంఘం ఆయకులు రవికిరణ్, శ్రీనివాస్, కరుణాకర్, ముక్తార్ హుస్సేన్, చలపతిరావుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.

## ప్రశాంతంగా పోడు భూమి గ్రామసభలు

**-ఎంపీఓ బత్తిని శ్రీనివాసరావు**

*పినపాక ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా పోడు భూముల సంబంధించిన గ్రామసభలు ప్రశాంతంగా పూర్తి చేశామని శుక్రవారం మండల పంచాయతీ అధికారి బత్తిని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూమి సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా క్షేత్రస్థాయిలో మండల పరిధిలోని పలు శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ఎఫ్ఆర్‌సి కమిటీలు ఏర్పాటు చేసి అటవీశాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి అనంతరం గ్రామ సభల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో 16 గ్రామ పంచాయతీలలో 30 గ్రామాలలో పోడు భూమి లబ్ధిదారుల గ్రామసభలను 15 రోజుల నుంచి నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామసభలలో మండల, గ్రామల సంబంధించిన ప్రజాప్రతినిధులు, అటవీశాఖ సిబ్బంది, మండల పరిషత్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది, గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ ప్రజలు, పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల , అటవీశాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**-మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-సిఐ రాజగోపాల్**

*పినపాక ప్రభాతవార్త:*



మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏడూళ్ల బయ్యారం సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం మోగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఇ బయ్యారం సిఐ రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా 8 మంది ప్రత్యేక వైద్య నిపుణుల సహకారంతో శనివారం జానంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మండల ప్రజలు వైద్య శిబిరానికి తరలించే క్రమంలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, హాజరైన ప్రజలకు వసతి సౌకర్యం, భోజన సౌకర్యంతోపాటు ఉచిత మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇ బయ్యారం సిఐ రాజగోపాల్, ఎస్ఐ టివిఆర్‌సూరి కోరారు.

# సమష్టి కృషితో అభివృద్ధి సాధ్యం: హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త :

కులమతాలకు అతీతంగా సమిష్టి కృషితోనే అభివృద్ధి చేయొచ్చని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో శుక్రవారం మస్జిదే అ(శయే ముబశ్శరహ్ శంకుస్థాపనను చేశారు. 12,13 వార్డు కౌన్సిలర్లు సిలివేరి అనిత, కడకంచి పద్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నో వ్యయప్రయాసాల నడుమ ఎట్టకేలకు మజీద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ ఏర్పడిన నాటి నుంచి మసీదు నిర్మాణం కొరకు స్థలం దొరకక ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అందరి కృషితో



మజీద్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రెండు వార్డుల్లో అన్ని సౌకర్యాలు సమకూరాయని, రూ.2 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు జమా మసీద్ ముతావాలి ఎండి హబీబ్, మౌలానా అంబ్దుల్ కరీం, హుస్సేన్ అలి, అబ్దుల్ నబీ సిరాజ్, అహ్మద్ సలీం, సాహెబ్ అహ్మద్ అలి, మఫ్టీ అబ్దుల్ మట్టిన్, మఫ్టీ ఇలియాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, నాలుగో వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, కోఆప్షన్ సభ్యులు రబ్బు, ఘాజి, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, కడకంచి వీరస్వామి, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, నీలం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లెక్కల కోసం అడవిలో చెట్లకిందనే నాటిన మొక్కలు

**- రోడ్డు మరమ్మతులతో నాశనం అవుతున్న వైనం- ముందు జాగ్రత్త లేకనే అపార నష్టం**

ఇల్లెందు, ప్రభాతవార్త :

నాటిన మొక్కలు నాశనం అయి పోతుంటే పాపం మొక్కలు అనే పరిస్థితి ఏర్పడింది. అసలే అడవి. ఆపై రోడ్డు పక్కనే మూడు వరుసల్లో మొక్కలు నాటారు. లెక్కల కోసం నాటినట్లుగా వాటిని చూస్తేనే అర్థం అవుతుంది. ఎందుకంటే ఆ ప్రాంతం దట్టమైన అడవి, ఆపై ఏపుగా ఎదిగిన చెట్లు రోడ్డుకు ఆనుకునే ఉంటాయి. వాటి మధ్యలోనే హరితహారం పేరుతో పలు పంచాయతీలతో మళ్లీ, మళ్లీ మొక్కలు నాటించారు. గత రెండేళ్లుగా ఇదే పనిగా ఉన్నా. అవి చెట్ల నీడలకు ఎదుగుదల లేకుండా పోయింది. ఆపై రహదారి మరమ్మతులతో ఉన్నవి కాస్త చచ్చి పోతున్నాయి. ఇది ఇల్లెందు నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిలోని పరిస్థితి. ఇల్లెందు నుంచి సమ్మక్క-సారలమ్మ గద్దెల నుంచి తొమ్మిదోమైలు తండా సమీపం వరకు రహదారి గుంతల



మయమై వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. దీనితో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చొరవతో రహదారి మరమ్మతులకు నిధులు మంజూరీ అయ్యాయి. దీనితో సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న తారు మొత్తం తొలగించి, రహదారి పక్కనే పోస్తున్నారు. తొలగించిన తారు పోసే చోటే పంచాయతీలు నాటిన మొక్కలు ఉన్నాయి. దానితో అవి పూర్తిగా విరిగి పోయి తీవ్ర నష్టం ఏర్పడుతుంది. రహదారికి పక్కనే నాటడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని స్పష్టమౌతుంది. ఇల్లెందు నుంచి తొమ్మిదోమైలు తండా వరకు అటు బొజ్జాయిగూడెం, ఇటు రోళ్లపాడు, తొమ్మిదోమైలుతండా పంచాయతీల పాలకులు మొక్కలు నాటించారు. వాటికి ఎప్పటికప్పుడు రక్షణకు జాలీలు కట్టడం, నిత్యం నీరు పోయిస్తున్నారు. అయినా పెద్దపెద్ద ఏపుగా ఎదిగిన చెట్ల మధ్య వేసినవి కావడంతో వాటిలో ఎదుగుదల లేదు. ఇంత చేసినా రోడ్డు మరమ్మతులకే అవి ఉపయోగం లేకుండా పోయాయి. ఈ రహదారి ఇప్పటికే హైవే పరిధిలోకి వెళ్లింది, ఒకటి, రెండేళ్లలో ఈ రహదారి విస్తరణ పనులు కూడా చేపట్టే అవకాశం ఉంది. అడవిలో, చెట్లకింది, మూడు వరుసల్లో వేసిన మొక్కలతో ఉపయోగం లేదనే చెప్పొచ్చు. అన్నీ తెలిసిన అధికారులే లెక్కల కోసం మొక్కలు నాటి ఇలా వృధా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వేసిన మొక్కలు చూస్తుంటే అయ్యో పాపం అనాల్సి వస్తుంది.

## నాగుల్‌మీరా దర్గాలో మాజీ ఎంపీ పూజలు

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్యలు శుక్రవారం ఇల్లెందు పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా సత్యనారాయణపురంలోని హజరత్ నాగుల్‌మీరా మౌలా చాన్ దర్గా ఉర్సే షరీఫ్‌లో ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీనగర్ పంచాయతీ వార్డు సభ్యుడు వల్లాల రంజిత్ గృహప్రవేశానికి హాజరయ్యారు. అదే పంచాయతీలోని తురక విజయ్-రేణుక దంపతుల కుమారున్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన గూళ్ల కోటయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. 13వ వార్డులకు చెందిన సంక్వార్ సుందర్‌లాల్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థిక సహాయం చేశ్వారు. కౌన్సిలర్ తోట లలితశారద మనవడు ఆదిత్యవర్ధన్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.



టీజీబీకేఎస్ నాయకులు కల్లెం కోటిరెడ్డి సతీమణి ఇటీవల మృతి చెందగా వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరీ చేయించినందుకు ఎమ్మెల్యేకు సన్మానం

ఇల్లెందు, ప్రభాతవార్త :

గత 35 ఏళ్లుగా రోడ్డు మార్గం లేని ఇల్లెందు మండలంలోని బాలాజీనగర్, ఇందిరానగర్ గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కృషితో బీటీ రోడ్డు మంజూరీ అయింది. రూ.1.40 కోట్లతో బీటీ రోడ్డు మంజూరీ చేయించడంతో ఆ పంచాయతీ ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. గత 35 ఏళ్లుగా రోడ్డు మార్గం లేక అవస్థలు పడుతూ రాకపోకలకు పడుతున్న ఇబ్బందుల్ని గుర్తించి బీటీ రోడ్డు మంజూరీ చేయించారని కొనియాడారు. రోడ్డు మంజూరీ అయిందన్న విషయం తెలుసుకున్న రెండు పంచాయతీల ప్రజలు ఆనందంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరీ అయిన బీటీరోడ్డు పనులను త్వరితగతిన



చేపడపుతామని తెలిపారు. వైఎస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ మాట్లాడుతూ తమ ప్రాంతవాసులు సరైన రోడ్డు సౌకర్యం లేక అవస్థ పడుతున్న విషయం గుర్తించి రోడ్డు మంజూరీ చేయడాన్ని కొనియాడారు. ఎమ్మెల్యేకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లెందు మండల యూత్ ప్రెసిడెంట్ నీలం రాజశేఖర్, ఇందిరానగర్, బాలాజీనగర్ వాసులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం



టేకులపల్లి, ప్రభాతవార్త:

మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారని కఠిన నియమాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందని దీని ఎక్కడబడితే అక్కడ చేయరని అన్నదానం చేయడం మహాభాగ్యం అని కోయగూడెం సర్పంచ్ ఉమాసురేందర్, జిల్లా పరిషత్ ఛైర్మన్ సతిమణి కోరం లక్ష్మిలు అన్నారు. శుక్రవారం శ్రీ కోదండరామలయంలో గోల్యాతండా సర్పంచ్ బోడ నిరోషామంగీలాల్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హజరై అన్నదాన కార్యక్రమంను ప్రారంభించి 21మంది పీఠం గురు స్వాములకు శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో ధరావత్ తావుర్యానాయక్, మోహన్‌రావు, వస్య, డి. లాలు, చిర్ర సతీష్, వి. కిషన్, జయంత్, వెంకటేశ్వర్లు, సురేష్, విజయ్, బి. మాన్సింగ్, భక్తులు, గ్రామ పెద్దలు, సత్యనారాయణ, రాధకృష్ణ, రవి, నరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబాపై దృష్టి పెట్టిన ఆబ్కారీ శాఖ

**- బెల్లం అమ్మకాలపై నిఘా**

ఇల్లెందు, ప్రభాతవార్త :

గుడుంబా అమ్మకాలు ఇప్పుడిప్పుడే, అక్కడక్కడ మొదలవుతున్నాయన్న సమాచారంతో ఆబ్కారీ శాఖ దృష్టి సారించింది. గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మకాలపై నిఘా పెట్టింది. దానిలో భాగంగా ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో గుట్కా నిషేదం సమయంలో విచ్చలవిడిగా అమ్మకాలు చేసిన వ్యాపారులు, ఇప్పుడు గుట్కా అమ్మకాలపై నిషేదం ఎత్తివేయడంతో ఆ వ్యాపారులు ఇప్పుడు బెల్లంపై దృష్టి సారించారు. గుడుంబా తయారీపై దృష్టి సారించిన ఆబ్కారి అధికారులు అసలు బెల్లం అమ్మకాలు చేసే వారిని వదిలి, గుడుంబా తయారీకి తీసుకొచ్చిన వారు ఎక్కడో తెచ్చామని సమారమిస్తే వారిని అదుపులోకి తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇంటి వాడకాలకు ఉపయోగించే తెల్లబెల్లంతోనే గుడుంబా తయారీదారులు గుడుంబాను తయారీ చేస్తున్నారు. దీనితో కిరాణా వ్యాపారులు కూడా తక్కువ మొత్తం లోనే తీసుకొచ్చి అమ్మకాలు చేస్తున్నారు. కొందరు కిరాణా వ్యాపారులు మాత్రం గుట్టుచప్పుడు కాకుండా పెద్దమొత్తంలో తెల్లబెల్లం తీసుకొచ్చి అమ్మకాలు చేస్తుండటంతో ఆబ్కారి శాఖ దృష్టి సారించింది. కానీ.. గుట్కా అమ్మకాల్లో ఆరితేరిన వ్యక్తులే బెల్లం వైపు దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. నిఘా పెట్టాల్సిన అవసరం ఆబ్కారి శాఖపై ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ చెక్కుల పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సిఎం సహాయనిధి నుంచి మంజూరీ అయిన ఎల్‌వోసీ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుక్రవారం ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీదేవి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఎల్‌వోసీ, కామేపల్లి మండలం గోవింద్రాలబంజరకు చెందిన ఎం.తోల్చాకు రూ.1.50 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఎంపీటీసీ ఎల్.సునీత, గిన్నారపు రాజేష్, సత్తాల హరీష్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకురాలు మౌనికలు పాల్గొన్నారు.

## దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి



*కల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కల్లూరు ఎస్సై కొండలరావు వ్యాపారస్తులను కోరారు. కల్లూరులోని గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం అని, అను నిత్యం నిఘానేత్రం ద్వారా పరిశీలన చేసుకోవచ్చని, దుకాణంలో జరుగుతున్న లావాదేవీలు, ఖాతాదారులు, లబ్దిదారులు రాకపోకలు, నడవడిక అన్ని గమనించవచ్చని పేర్కొన్నారు. కల్లూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో కూడా దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులను కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపారస్తులతో ఒక్కొక్కరితో మాట్లాడి వారి సమాచారాన్ని తీసుకున్నారు. వ్యాపారస్తులు సీసీ కెమెరాలు పెట్టి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పాలకవర్గం, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వసతి గృహాల ఆకస్మిక తనిఖీ



*కల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో కల్లూరు డివిజన్ బీసీ సంక్షేమ అధికారి నరసయ్య బిసి వసతి గృహమును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు, పుస్తకాలు, ట్యూటర్ వివరాలు వివరాలు, విద్యార్థుల సంక్షేమ వివరాలు, హాజరు వివరాలు, మెనూ వివరాలు, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాస్మోటిక్ ఛార్జీలు పంపిణీ చేసిన అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లూరులో పర్యటించిన మాజీ ఎంపి పొంగులేటి

*కల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*



తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కల్లూరు మండలంలో పర్య టించారు. పర్యటనలో భాగంగా కల్లూరులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన కాటేపల్లి కిరణ్ అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరుముడి అనంతరం శబరికి వెళుతున్న అయ్యప్పస్వాముల యాత్ర విజయవంతం కావాలని ఈ సందర్భంగా పొంగులేటి ఆకాంక్షించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, మండల నాయకులు యాసా వెంకటేశ్వరరావు, కెవి., ఏనుగు సత్యంబాబు, మద్దినేని లోకేష్, ఉస్మాన్, తురాబ్ అలీ, ఏసురెడ్డి పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీను సందర్శించిన విద్యార్థులు

*పెనుబల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వియం. బంజర్ జట్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు తదితరులు శుక్రవారం విద్యార్థులతో కలిసి ఎస్‌సిఎస్‌సి వైజ్ఞానిక ప్రదర్శన కొరకు ఖమ్మంలో సమర్పించు నిమిత్తం కోల్‌మైన్స్‌పై సమగ్ర నివేదిక రూపకల్పన కొరకు సత్తుపల్లి జేవీఆర్ ఓసీ (మైన్స్)ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు పి. నరసింహారావు, వెంకటాచారి, బి. సంతోష్, విద్యార్థులు దొంతు చందన, చిన్నం సుకన్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను అక్కడ సిబ్బంది మైన్స్ మొత్తం తిరిగి చూపించారు.

## కమ్మేసిన పొగమంచు-వాహన దారుల ఇక్కట్లు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజాము 5గంటల నుండి దాదాపు 7.30గంటల వరకూ మంచు అధికంగా కురవడంతో రహదారులను కమ్మేసింది. దీంతో మంచు ప్రభావం అధికంగా ఉండటంతో వాహన దారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. రహదారులపై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో వాహన దారులు జాగరూపులై నెమ్మదిగా లైట్‌లను వేసుకొని ప్రయాణం సాగించారు. ఇదే క్రమంలో చలి తీవ్రతతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు.

## ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోండి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:*

స్పెషల్ సమ్మరి రివిజన్-2023 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ చల్లా ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వారావుపేట(118 ఎస్టీ నియోజకవర్గంలో ఈనెల 26,27తేదీలలో మరియు డిసెంబర్ 3,4తేదీలలో పోలింగ్ బూత్ ల వద్ద ఈ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను నవంబర్9న ప్రకటించడం జరిగిందని ఆ ఓటర్ల జాబితాకు సంబంధించి డిసెంబర్ 8వ తేదీ లోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు. సవరణలు ఓటు తొలగింపు, కొత్త ఓట్ల నమోదు, 2023 జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు నమోదు అయిన ప్రతీ ఒక్క ఓటరు వారి యొక్క ఆధార్ నెంబర్‌ను తమ ఓటుకు 6బి ఫారం ద్వారా అనుసంధానం చేసుకొనుటకు సంబంధిత బూత్ స్థాయి అధికారులు పైన తెలిపిన తేదీలలో ఉదయం 10గంటల నుండి సాయంత్ర 5గంటల వరకూ పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పెనుబల్లిలో పర్యటించిన మాజీ ఎంపి పొంగులేటి

*పెనుబల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా యలమంచి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్పస్వాముల ఇరుముడి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా ప్రైవేట్ స్కూల్లో ప్రారంభోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, అట్లూరి సత్యనారాయణరెడ్డి, గడిపర్తి శ్రీను, దొడ్డా శ్రీను, నవజీవన్, యడ్ల సుబ్బారావు, కర్రి సదా, చిలుకూరి వెంకటేశ్వరరావు, కర్రి కమలాకర్‌రావు, రాచబంటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## టీకాల అమలు ప్రక్రియను పరిశీలించిన కన్సల్టెంట్

*కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంను డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ హరిక శుక్రవారం సందర్శించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను వైద్య సిబ్బందితో సమీక్షించారు. బాలింతలకు ఇస్తున్న టీకాలకు సంబంధించిన కార్డులను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. టీకాలను విధిగా తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, వ్యాధులు ధరి చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వాంకుడోత్ విజయ, రాంబాయి, కొర్ర నీలా, లక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు ఎస్సీ విద్యారులు ఆహ్వానం

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:** తె రాష్ట్ర ప్రభుత్వం అందించే స్కాలర్షిప్‌కి అప్లై చేసుకోవడానికి వైబ్‌సైట్ అందుబాటులో ఉందని ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమఅధికారి జె.వేణు శుక్రవారం తెలిపారు. స్కాలర్షిప్ అమౌంట్ సంవత్సరానికి 5-8వ తరగతులు బాలికలకు రూ.15వందలు, 5-8వ తరగతి బాలురుకు రూ.1000, 9-10వ తరగతులు బాలికలు, బాలురుకు రూ. 3వేలు అన్నారు. ఫోటో, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు, అందజేయాల్సినవి... ప్రింటెడ్ అప్లికేషన్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, కులం సర్టిఫికెట్ జిరాక్స్, ఆదాయం సర్టిఫికెట్ ఒరిజనల్‌లు అప్లై చేయడానికి ఏలాంటి యూజర్ ఐడీ కానీ పాస్వర్డ్ కానీ అవసరం లేదు. వెబ్‌సైట్ లింక్ కోసం క్లిక్ హెచ్‌టీటీపీఎస్://తెలంగాణఇపీఎఎస్ఎస్.సీజీజీ.జీవీ.ఇన్/... వివరాల కోసం తమను సంప్రదించాలని కోరారు.




## పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించిన జనరల్ మేనేజర్



*దమ్మపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని శుక్రవారం ఆయిల్‌ఫెడ్ డివిజన్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ పరిశీలించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి నేడు(శనివారం) మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను ఆయన పరిశీలించినట్లు తెలిపారు. శనివారం ఉదయం 10గంటలకు పెనుబల్లి చేరుకొని అక్కడ పామాయిల్ నర్సరీని తనిఖీ చేస్తారని అనంతరం ఇక్కడ పామాయిల్ కార్మాగారంలో జరుగుతున్న వర్క్‌లను, పామాయిల్ కేంద్రీయ నర్సరీని సందర్శించి అధికారులతో సమీక్షిస్తారని అన్నారు.

## హెరిటేజ్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్‌లు జారీ



*దమ్మపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:*

హెరిటేజ్ ఆధ్వర్యంలో పశువులకు శుక్రవారం ఇన్సూరెన్స్‌లు జారీ చేశారు. మండల పరిదిలోని వడ్లగూడెం గ్రామంలో రాజేష్ అనే రైతు హెరిటేజ్ ఆధ్వర్యంలో తన గేదెకు ఇన్సూరెన్స్ చేయించారు. అనుకోకుండా తన గేదె అనారోగ్యంతో మరణించడంతో అతను హెరిటేజ్ వారిని ఆశ్రయించారు. దీంతో రూ.75వేల ఇన్సూరెన్స్ చెక్‌ను మంజూరి చేసి అందజేశారు. అనంతరం ఇంచార్జి మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ రైతులకు కూడా రూ.2లక్షల వరకూ ఇన్సూరెన్స్ అందిస్తుందని తెలిపారు. రైతులు ఇన్సూరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫుడ్స్ రీజనల్ ఇంచార్జి ఎం వరప్రసాద్, అల్లిపల్లి యూనిట్ ఇంచార్జి జి వెంకటేష్, స్థానిక పాల ప్రతినిధి హరి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో అన్నదాన ం

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిపారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్తాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# దాన భూమిలో నర్సరీ తొలగించాలి

**-గుడి నిర్మాణానికి సహకరించండి**

**-గ్రామస్తుల డిమాండ్**

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 25*

ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు సంబంధిత సర్పంచ్ కుటుంబసభ్యులు ఆలయ నిర్మాణానికి దానంగా ఇచ్చిన 3 కుంటల భూమిలో పంచాయతీ



ఏర్పాటుచేసిన నర్సరీని తొలగించి ఆలయ నిర్మాణానికి సహకరించాల్సిందిగా స్తానికులు అధికారులను కోరుతున్న వైనమిది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం గంగారం తండా పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామస్తులు ప్రస్తుత



సర్పంచ్ భూక్యా విజయ కుటుంబసభ్యులతో మాట్లాడి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఆమెను ఎన్నుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి సంబందించి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు వీలుగా సర్పంచ్ విజయ భర్త భూక్యా నాగేశ్వరరావు 10.1.2019న తన స్వాదీనంలో ఉన్న 3 కుంటల భూమిని దేవాలయ నిర్మాణానిక పంచాయతీ పేరుతో దాన పత్రంగా పెద్దల సమక్షంలో రాసి ఇచ్చారు. అయితే గత కొంతకాలంగా గ్రామస్తులు ఆలయ నిర్మాణం చేపట్టడానికి వీలుగా నర్సరీని తొలగించాలని పంచాయతీ సర్పంచ్‌తో పాటు మండల అధికారులకు సమాచారం ఇచ్చారు. నెలలు దాటుతున్నా ఈ సమస్యను పట్టించుకోకపోవడంతో సోమవారం గంగారం



रु.50 Rs.50
INDIA NON JUDICIAL
TELANGANA

తండాకు చెందిన స్వాములు భూక్యా అనిల్,నూనావత్ కిరణ్, దేవ్‌సింగ , బావ్‌సింగ్, ఎడ్యా నాయక్‌లు గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో సర్పంచ కుటుంబసభ్యులు ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 3 కుంటలకు సంబందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి కార్యదర్శికి తెలిపినా నర్సరీని తొలగిస్తారని చెప్తారు కానీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని గ్రామస్తుల విన్నపం మేరకు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే న్యాయం కోసం జిల్లా అధికారుల వద్దకు వెళతామన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక పూజలు

*వైరారూరల్,నవంబర్25,ప్రభాతవార్త:*

వైరా మండలం మునలిమడుగు గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునలిమడుగు గ్రామానికి వచ్చిన మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే రాములునాయక్‌కు గ్రామ సర్పంచ్ చింతనిప్పు సుధారాణి, కరుణాకర్ దంపతులు స్వాగతం పలికారు. ఆలయ పండితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్



బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వరరావు,



పసుపులేటి మోహన్‌రావు, మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, వేల్పుల మురళి, సురేష్, కోఆప్షన్ సభ్యులు బీబాసాహెబ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

*వైరా,నవంబర్25,ప్రభాతవార్త:*

రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తామర పురుగు, చీడ, పీడలు, తెగుళ్ళు వలన నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్‌లో దళారీల దోపిడి అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్), ప్రజాపంథా, అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంఅ పార్టీ డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వాన గల బిజెపి ప్రభుత్వం 2022 నాటికి రెట్టింపు ఆదాయం తీసుకొస్తామని చేసిన హామీ అమలు చేయకపోగా కనీస మద్దతు ధరలు శాస్త్రీయంగా నిర్ణయించలేదని విమర్శించారు. సాగుకు ఉత్పత్తి ఖర్చు 20% నుండి 30% వరకు పెరిగితే కనీస మద్దతు ధరలు రెండు నుండి 8%కు మించి పెంచలేదని, దీనివలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. పత్తికి క్వింటాకి రూ.15వేలు,



మిర్చికి రూ.30వేలు, వరికి రూ.3500లు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు నవంబర్28న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దర్నా జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిలాజరు, పాశం అప్పారావు, వద్దె సత్యం, జాని తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిరంజన్‌రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాములునాయక్

*వైరా,నవంబర్25,ప్రభాతవార్త:*

వైరా మండలం మునలిమడుగు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం సందర్శనలో భాగంఅ వైరా నియోజకవర్గానికి వచ్చినటువంటి మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదురనగ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, జిల్లా దిశాల కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు, సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, జూలురుపాడు నాయకులు రాంబాబు తదితరులు



పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 25*

సింగరేణి మండలం బాగ్యనగర్‌తండాకు చెందిన అజ్మీర కృష్ణ మృతి చెందడంతో బాధిత కుటుంబానికి శుక్రవారం మండల తెరాస మైనార్టీ నాయకులు గౌస్ పాషా, తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు బియ్యాన్ని వితరణగా అందజేసారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ,అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు,దారావత మంగీలాల , ఎంపిటిసి ఉమాశంకర , మండల ఎస్‌సి యూత్ అధ్యక్షులు రఘు, వాంకుడోతు కరణ్‌సింగ ,నరేష్ పాల్గొన్నారు

# షాదీఖానా పనులకు నిధులు ఇవ్వాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 25*



కారేపల్లిలో గల షాదీఖానాలో పెండింగ్ పనులకు నిదులు మంజూరిచేయాలని పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మండల జమామసీదు కమిటి అధ్యక్షులు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీష్‌రావుకు విన్నవించారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందరబ్బంగా పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు నిదులు మంజూరి చేయడంతో పాటు అంతర రహదారులకు సిసి నిర్మాణాలు,డ్రైనేజి ఏర్పాటుకు సహకరించాల్సిందిగా కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో షాదీఖానా నిర్మాణం పూర్తి అయిందని పెండింగ్‌లో ఉన్న పనులకు రూ. 5లక్షలు మంజూరి చేయాలని మంత్రిని కోరారు.

# పాఠశాల నిర్వహణ గ్రాంటు విడుదల చేయాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 25*



పాఠశాలల నిర్వహణకు సంబందించి పెండింగ్‌లో ఉన్న నిర్వహణ గ్రాంటును విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, ప్రదాన కార్యదర్శి బి మంగీలాల్ డిమాండ చేసారు. కారేపల్లిలో శుక్రవారం వారు మాట్లాడుతూ గత ఏడాది గ్రాంటు విద్యాసంవత్సరం ముగిసే సమయంలో విడుదల చేసి వేసవి సెలవుల్లో ఖాతాలను రద్దు చేసి నిల్వ ఉన్న గ్రాంటును వెనక్కి తీసుకున్నారన్నారు. సమగ్ర శిక్ష పిఎబి ఆమోదం మేరకు విద్యాశాఖకు బడ్జెట విడుదలై 2 నెలలు గడుస్తున్నా పాఠశాలల నిర్వహణ గ్రాంటు విడుదల చేయలేదన్నారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులే ప్రతి అవసరానికి స్వంతంగా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు బోధన అభ్యాసన సామాగ్రి కొనుగోలు లైబ్రరీ లేబరేటరీ తదితర అవసరాలకు నిధుల కొరత ఇబ్బంది కరంగా ఉందన్నారు. జిపిఎఫ్, టిసిజి బిల్లులు కూడా విడుదల చేయాలని కోరారు.

# ఫారెస్ట్ రేంజర్‌కు నివాళులు అర్పించిన మదన్‌లాల్

*వైరా,నవంబర్25,ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావుకు శుక్రవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నివాళులు అర్పించారు. రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన బానోతు మదన్‌లాల్ ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మదన్‌లాల్ ఓదార్చారు. శ్రీనివాసరావు మరణవార్త తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. మదన్‌లాల్ వెంట పలువురు ఈర్లపూడి గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఆర్టీసీలో ప్రయాణించి సురక్షితంగా గమ్యాలను చేరుకోండి

**డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ**

*సత్తుపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:*
ప్రజల సౌకర్యార్థం 90 ఏళ్లగా సురక్షిత సేవలందిస్తున్న ఆర్టీసీని ఆదరించాలని సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ కోరారు. శుక్రవారం సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో సర్పంచ్ కంచర్ల రమాదేవి అధ్యక్షతన ' ప్రజల వద్దకే ఆర్టీసీ అనే కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ పాల్గొని మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ సంస్థ ప్రజలకు అనేక రాయితీలను కల్పిస్తుందని అన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి చదివే 18 సంవత్సరాల బాలికలకు, 1వ



తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదిదే 12 సంవత్సరాల లోపు వారికి ఉచిత బస్ పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు అందిస్తుందన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్ పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు బస్సులను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలోనే సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు. సత్తుపల్లి నుంచి తిరుపతికి ప్రతి రోజు 3. గంటలకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దలకు రూ. 900, పిల్లలకు రూ. 300 అధనంగా చెల్లించిన ట్లయితే దర్శనం టికెట్ల కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ది రాజు, ఎంపీటీసీ నాగోటి పుష్పావతి,, వార్డు సభ్యులు పరిణి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఏడిసి పసుపులేటి సుబ్బారావు, కంచి శాంసన్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి







*సత్తుపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం మారుమూల గ్రామాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని గంగారం, తుంబూరు, కాకర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసిఎస్) చైర్మన్‌లు మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్‌లు కోరారు. సొసైటీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లి మండలంలోని పైన తెలిపిన సొసైటీల పరిధిలోని గంగారం, బేతుపల్లి, నారాయణపురం మరియు తుంబూరు, కిష్టాపురం, సధాశివునిపాలెం, కాకర్లపల్లి, బుగ్గపాడు గ్రామాలలో పై సొసైటీ చైర్మన్‌లను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం మధ్య దళారుల భారిన పడకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ధ్యేయంతో ప్రభుత్వం గ్రేడ్ –1కు క్వింటాకు రూ. 2060 చొప్పున, గ్రేడ్ –2 క్వింటాకు రూ. 2040 చొప్పున ధర ప్రకటించడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం మారుమూల గ్రామాలలో సైతం సొసైటీలు, ఐకేపీలు, ఏఎంసీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాలలో రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనడానికి నిరాకరించినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని చైర్మన్‌లు మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, వైఎస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, కంచర్ల రమాదేవి, సొసైటీ సీఈవోలు వీరస్వామి, వెంకట రత్నం, వెంకటేశ్వరరావు, దేశిరెడ్డి రంగారెడ్డి, మరియు ఆయా సొసైటీల డైరెక్టర్లు, సిబ్బంది,ఏఈఓ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

*సత్తుపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ ప్రభావిత ప్రాంతం మరియు పరిసర గ్రామాలలో మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం చెరుకుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిధిగా కిష్టారం ఓసీ నర్సింహారావు హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డా. జగదీష్ మరియు వైద్య బృంధం పలు శిబిరానికి వచ్చినటువంటి ప్రజలకు బీపీ, షుగర్, జ్వరం వంటి తదితర ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సర్పంచ్ ఇరప లలిత జగదీష్,ఓసీ సంక్షేమాధికారి విజయ్ సంధీప్, సుమారు 85 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మందడపు

*పెనుబల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*
మండల పరిధిలోని పలు పంచాయితీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రారంభించారు. మండల పరిధిలోని లంకపల్లి, పెనుబల్లి, అడవిమల్లేల గ్రామపంచాయితీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్‌లు ముప్వా సరోజిని, తావూ నాయక్, మందడపు అశోక్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్వా అశోక్‌బాబు, జక్కంపూడి శ్రీను, చిలుకూరి వెంకట రామారావు, మందపాటి వెంకటరెడ్డి, సి. ప్రసాద్, నేతుల వెంకటి, చలపతిరావు, ఏఇ ప్రసాదరాజు, కోఆపరేటివ్ బ్యాంక్ సీఈఓ అర్వపల్లి చెన్నారావు, ఐకెపి ఏపిఎం, సీసీలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## సునీతకు నివాళులర్పించిన మాజీ ఎం.పి. పొంగులేటి



*తల్లాడ, ప్రభాతవార్త నవంబర్ 25*
మండల పరిదిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబర్ మేడీ సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించి సునీతకు నివాళులర్పించారు. వారి కుమారులు నరేష్; నాగేశ్వరరావు, రాంబాబులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఆన వెంట తెరాస జిల్లా నాయకులు మట్టా దయానంద , డిసిసబి డైరక్టర్ తుళ్లూరు భద్రయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, గణేశుల రవి, లక్ష్మీనారాయణ, పోట్రు శ్రీను, సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, ఉప సర్పంచ్ గుత్తికొండ అన్నమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యులు మాగంటి వెంకటేశ్వర్లు, మాగంటి శ్రీను, బానోతు నరసింహారావు, మీర్జా మహబూబ్ పాల్గొన్నారు .

## వరిసాగు రైతులను ప్రోత్సహించిన ఎన్.ఆర్.ఐ.



*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 25*
మండల పరిదిలోని కుర్నవల్లికి చెందిన ఎన్ఆర ఐ డాక్టర్ ముక్కెర శివరామకృష్ణారెడ్డి గ్రామంలో సేంద్రియ పద్దతిలో పంట పండిస్తున్న రైతులు అయలూరి లక్ష్మారెడ్డి, యరమల రవీంద్రారెడ్డి, శీలం వెంకటరెడ్డిలకు ఒక్కొక్కరికి రూ. 5వేల చోప్పున మొత్తంగా ర. 15వేలను ప్రోత్సాహకంగా సర్పంచ్ ఐలూరి లక్ష్మీ చేతుల మీదుగా రైతువేదికలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో అందజేసారు. ఈ సందర్భంగా కుర్నవల్లి క్లస్టర్ పరిదిలోని రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన ముక్కెర శివరామకృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకొడిమ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ హస్సన్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగేశ్వరరావు, రైతులు యరమల నాగార్జునరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, ఎవికె రెడ్డి, భిక్షారెడ్డి, రాఘవరెడ్డి, దరగయ్య, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## చప్పగా ముగిసిన పంచాయతీ సర్వసభ్య సమావేశం



*తల్లాడ, ప్రబాతవార్త. నవంబర్ 25*
మూడునెలలకోసారి జరిగే పంచాయతీ సర్వసభ్య సమావేశానికి పంచాయతీ ప్రజలు దూరంగా ఉంటున్నారు. ఒకరోజు ముందే పంచాయతీ సమావేశం ఉంటుందని లౌడ్ స్పీకర్ల ద్వారా విస్తృత ప్రచారం చేసినా సాదారణ జనంతో పాటు పాలకవర్గ సబ్యులు కూడా పటి ంచుకునే పరిసి ్తతి కనబడటంలేదు. సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం.డి.వో. బి .రవీంద్రారెడ్డి, కార్యదర్శి ఉమ, ఎం.పి.టి.సి. దగ్గుల రఘుపతిరెడ్డి, దూపాటి భద్రరాజు, గుంటుపల్లి వెంకటయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, చల్లా నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ విజయంలో కార్యకర్తల పాత్ర కీలకం

**-ప్రతీ వంద ఓటర్లకి ఓ బాధ్యుడి నియామకం-మరికొద్ది రోజుల్లో పల్లె నిద్ర కార్యక్రమం**
**-నర్సింగ్ కళాశాల మంజూరు సంతోషదాయకం -సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కందాళకు కృతజ్ఞతలు**

### మండల పార్టీ సమావేశంలో బెల్లం వేణుగోపాల్

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త*



టీఆర్ఎస్ పార్టీ సాధించిన అనేక విజయాలలో పార్టీ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకం అని ఆ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్



తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ పరిధిలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో టీఆర్ఎస్ పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయా గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. తొలుత ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ ప్రతిష్టతకు గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి అభిప్రాయాలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులను ఉద్దేశించి వేణు మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పార్టీ మరింత ప్రతిష్టతకు గాను పల్లె నిద్ర కార్యక్రమమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పటిష్టత గ్రామాభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతీ వంద మంది ఓటర్లకు ఒక బాధ్యున్ని నియమించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారికి సొంతింటి నిర్మాణ పథకం, దళిత బంధు యూనిట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు జరిగే విధంగా పార్టీ బాధ్యులు చొరవ తీసుకోవాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరైన నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపరు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కందాళకు మండల పార్టీ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నందున్న కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఏ పార్టీతో పొత్తుపెట్టుకున్నా కలుపుకోని పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎండపల్లి వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమ, వైఎస్ ఎంపీపీ దర్గయ్య, నాయకులు వెంపటి రవి, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, లక్ష్మణ్ నాయక్, ముత్యం కృష్ణారావు, అక్కినపల్లి వెంకన్న, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

*తిరుమలాయపాలెం,నవంబర్ 25, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అని సర్పంచ్ పుల్లూరు యాకయ్య, నాగరాజు శుక్రవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని సుద్దవాగుతండా గ్రామపంచాయితీ ముజాహిద్‌పురంలో రూ. లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి చెందేలా సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రత్యేక దృష్టి సారించి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుకి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు



ఉప్పునూతల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ బానోత్ మల్సూరు, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, నల్లగట్ల లావణ్య ప్రభాకర్, సైదులు, కో ఆప్షన్ సభ్యులు బొజ్జ కొండలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాసారు మాకే కావాలంటూ విద్యార్థులు ఆందోళన

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

మాసారు మాకే కావాలంటూ విద్యార్థులు పాఠశాల ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించిన సంఘటన శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలలో 62మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. కాగా వీరిలో ఎస్టీటిగా విదులు నిర్వహిస్తున్న చామంచుల వెంకన్న అనే ఉపాధ్యాయుడిని ఇటీవల డిప్యూటేషన్ పై కాకరవాయి ప్రాథమిక



పాఠశాలలకు కేటాయించారు. దీనికి నిరసనగా విద్యార్థులు తరగతులు బహిస్కరించి తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.... సదరు ఉపాధ్యాయుడిని కాకరవాయి గ్రామానికి



కేటాయించడం వలన విద్యార్థులకు బోధనలో న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే గ్రామంలోని ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠవాలకు వెళ్లడం లేదన్నారు.

## ఓసీలో రూ. 27 లక్షల విలువైన యంత్రాన్ని ప్రారంభించిన జీఎం

*సత్తుపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ నందు రూ. 27 లక్షల విలువ కలిగి 13 టన్నుల సామర్థ్యం కలిగినటువంటి ఈ యంత్రాన్ని కొత్తగూడెం సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్ శుక్రవారం ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ ఓసీలో బొగ్గు ఉత్పత్తి వేగవంతం చేయడానికి ఈ యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ యంత్రం ద్వారా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై. రఘురామిరెడ్డి, కిష్టారం పీవో నర్సింహారావు, మనేజర్ వెంకటేశ్వరరావు, పీఈలు రమణరావు, లక్ష్మణమూర్తి, ఫిట్ సెక్రటరీలు (టీబీజికెఎస్) గద్దె మురళీ కృష్ణ, సీనియర్ పీవో విజయ్ సంధీప్,కంపెనీ సర్వీస్ ఇంజనీయర్‌లు బషీర్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 22రోజులుగా అయ్యప్ప భక్తులకు అన్నదానం

*కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*



కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 22వ,రోజు కామ వెంకటేశ్వర్లు స్వామి తాత నరేష్‌స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో,సాంప్రదాయ బద్ధంగా పడిపూజ, అన్నదానం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో గురుస్వాములు తంగేళ్లపల్లి తిరుపతయ్య,కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు,గుగ్గిళ్ళ రవిస్వామి, కొర్రతండ హీరాలాల్, దుంపటి ఉపేందర్, కాసిబోయిన నవీన్, గుగ్గిళ్ళ నిఖిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## అనుమతిలేని అక్రమ వెంచర్‌ల పై చర్యలు తప్పవు



*నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*

ప్రభుత్వ అనుమతి పొందని అక్రమ వెంచర్‌ల పట్ల చర్యలు తప్పవని ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక రియల్టర్ వేసిన వెంచర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. అక్రమ వెంచర్‌ల పై బోర్డులు పెట్టండి, నోటీసులు ఇవ్వాలని ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్‌ను ఆధేశించారు. అక్రమంగా వెంచర్‌లు వేసిన రియల్టర్‌లకు నోటీసులు ఇచ్చినా ఏమాత్రం స్పందించడం లేదని స్దానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ ఎంపిడివో కే.జమలారెడ్డికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శివ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ నెల్లూరి అనురాధ వితరణ



*నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*

మంద్రాజుపలి ్ల గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ తన వితరణ జౌధార్యంను ఘనంగా చాటుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు విద్యాభోదన చేసేందుకు అవసరమైన విద్యా వాలంటీర్‌ను ఆమె ఏర్పాటు చేసారు. సదరు విద్యా వాలంటీర్‌కు నెలకు రూ.5వేలు వేతనంను ఆమె శుక్రవారం విదా ్య వాలంటీర్‌కు అందచేసి తన జౌధార్యంను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌లు తోళ్ళ బుచ్చాలు, నెల్లూరి వెంకటేశ్వరరావు, తుమ్మ ఉపేందరరావు, కొలికపొంగు నగేష్, పసుపులేటి వీరబాబు, నెల్లూరి బేబీ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శిగా సతీష్

*నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*



పిడిఎస్‌యు జిల్లా సహయ కార్యదర్శిగా రాజేశ్వరపురం గ్రామంకు చెందిన వడ్లమూడి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వైరాలో జరిగిన పిడిఎస్‌యు 22వ మహసభలో పిడిఎస్‌యు జిల్లా కమిటి ఎన్నిక జరిగింది. ఈ కమిటీలో జిల్లా సహయ కార్యదర్శిగా వడ్లమూడి సతీష్ ఎన్నికైనారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తానని ఆయన చెప్పారు. పిడిఎస్‌యు జిల్లా సహయ కార్యదర్శిగా వడ్లమూడి సతీష్ ఎన్నిక పట్ల పలువురు విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పాఠశాలల నిర్వహణ నిధులను విడుదల చేయాలి

*నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకుడు ఆర్.అరవిందకుమార్ డిమాండ్ చేసారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి పాఠశాలల నిర్వహణ నిధులను విడుదల చేయకపోవడం వలన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయ సిబ్బందికి చెల్లించాల్సిన జిపిఎఫ్ రుణాలు , పార్ట్‌ఫైనల్, టిఎస్జీఎల్ఐ రుణాలు, పిఆర్సీ ఏరియర్స్, సరెండర్ లీవ్ బిల్స్, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ ప్రకటన చేసిన వారిలో టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటీ భాధ్యులు ఏ.విజయకుమార్,

# తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలి

**-ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నాం**

**-18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటర్లుగా నమోదు కావాలి**

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**



భద్రాచలం ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా పాలకులను ఎన్నుకునేందుకు తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయుటకు క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతలు చాలా విలువైనవని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ పాఠశాల, బూర్గంపహాడ్ మండలం, ఎంపి బంజరలోని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను ఆయన తనిఖీ చేశారు. మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియ దరఖాస్తులను రిజిస్టరులో నమోదులు చేసి జాగ్రత్తగా భద్రపరచాలని, మరణించిన వ్యక్తులను ఓటరు జాబితా నుండి తొలగించేందుకు తప్పని సరిగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. 17 సంవత్సరాలు దాటిన వ్యక్తులు కూడా భవిష్యత్తు ఓటర్లుగా నమోదు కావడానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు, రానున్న సంవత్సరంలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ఆరోగ్యవంతమైన తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాల్సి ఉన్నట్లు తెలియజేశారు. విద్యార్ధులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ఎంబాసిడర్లుగా నియమించి ఓటరుగా నమోదులు చేపిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో ఎన్నికల లిటరసీ క్లబ్బులు ఏర్పాటు ద్వారా విద్యార్ధులకు ఓటు హక్కు వినియోగం, ఓటు విలువ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. లిటరసీ క్లబ్బులు ద్వారా యువత ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటు హక్కు వినియోగంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. యువతకు అవగాహన కొరకు పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియపై వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం వంటిపోటీలు నిర్వహించినట్లు చెప్పారు. యంపి, బంజర పాఠశాలలో ఓటు హక్కు వినియోగం, ఓటు హక్కు నమోదు తదితర అంశాలపై విద్యార్ధులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రత్యేక క్యాంపుల్లో ఓటర్ల జాబితాను పరిశీలన చేసుకోవాలని మార్పులు చేర్పులతో పాటు, నూతన ఓటరు నమోదుకు అవకాశం ఉందని, వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి ప్రక్రియను నిర్వహిస్తామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరూ నూతన ఓటర్లుగా నమోదు కావాలని ఆయన కోరారు. నూతన ఓటరు నమోదుకు కావాల్సిన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో ఆధార్ నమోదు ప్రక్రియను బూతు స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరణించిన వ్యక్తులను ఓటరుజాబితా నుండి తొలగించేందుకు కుటుంబ సభ్యుల నుండి ధృవీకరణ తీసుకోవాలని ఆయన సూచించారు. ఎక్కువ ఓటర్లున్న గృహాలను పరిశీలన చేయాలని ఆయన సూచించారు. నేటి విద్యార్ధులు రాబోయే భవిష్యత్తు ఓటర్లని ఓటుహక్కుపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని చెబుతూ విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ బావుందని జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. జిల్లాలో 1092 పోలింగ్ కేంద్రాలకు బూతుస్థాయి అధికారులు, 109 మంది సూపర్‌వైజర్లున్నారని, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యువత ఓటుహక్కు నమోదు, వినియోగంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని పాఠశాల స్థాయిలో ఎలక్ట్రో లిటరసీ క్లబ్బులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల సహాయ సహకారాలతో ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగా ఓటుహక్కు వినియోగించేకునేందుకు భవిష్యత్ ఓటర్లుకు అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు జాయింట్ సీఈఓ రవికిరణ్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పోట్రూ గౌతం, వెంకటేశ్వర్లు, రత్నకళ్యాణి, స్వీప్ నోడల్ అధికారి మధుసూదన్‌రాజు, తహసీల్దార్ శ్రీనివాసయాదవ్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్యం వద్దు

**- మనస్పర్థలు లేకుండా పనిచేయాలి**

**- మీ ఎమ్మెల్యే నిజాయితీ పరుడు**

**- డబ్బుపై ఆశలేదు**

**- ప్రతి బూత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

**- పినపాక నియోజకవర్గ టీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రభుత్వవిప్ రేగా**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్25:

ఆధిపత్యానికి పోవద్దని, ప్రతిఒక్కరు సమర్ధవంతంగా మనస్పర్ధలు లేకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని, ప్రతి బూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు గిరిజనభవన్‌లో నిర్వహించిన పినపాక నియోజకవర్గ టీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమిష్టికృషితో పార్టీ గెలుపుకోసం సైనికుల్లా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. అన్నిమండలాల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేస్తానని ప్రతిగ్రామాన్ని అద్దంలా తయారుచేస్తానన్నారు. మీ ఎమ్మెల్యే నిజాయితీపరుడని, నేను చేసిన సహాయం ఎవరూ చేయలేరన్నారు. డబ్బుపై ఆశలేదు.. ఉన్నదాట్లోనే అందరికీ సహాయం చేసే గొప్ప మనసు ఉండాలన్నారు. దొంగతనానికి వస్తే పట్టుకున్నా మన్నారు. ప్రత్యేర్ధులకు దిమ్మతిరిగి పోయేలా ప్రతిఒక్కరు పనిచేయాలన్నారు. అన్నిగ్రామాల్లో ఇంటర్నల్, కనెక్టివిటీ రోడ్లతో పాటు బ్రిడ్జీలు, కల్వర్టుల నిర్మాణాలు పూర్తిచేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కొత్త, పాత తేడాలేకుండా అందరూ సమిష్టినిర్ణయాలతో పార్టీ పటిష్టతకు కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో ఏనియోజకవర్గంలో లేని విధంగా పినపాక నియోజకవర్గంలో అన్ని కులసంఘాలకు ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తున్నానన్నారు. భవనాల నిర్మాణంతో పాటు అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ 27వ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు రంగం సిద్ధం

**-డిసెంబర్ 4 నుంచి 18 వరకు నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రతి ఏటా నిర్వహించే ప్రతిష్టాత్మక నెహ్రూ కప్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు డిసెంబర్ 4 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోకులు వెల్లాడించారు. ఈ మేరకు భద్రాచలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఈ ఏడాది ఈ టోర్నమెంటు తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్ధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ , ఇరవెండి గ్రామం, చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ తాళ్లూరి రాజాశ్రీకృష్ణ, తాళ్లూరి జయశంకర్, డాక్టర్ గొట్టిపాటి అనితరాణి, వల్లూరుపల్లి వంశీకృష్ణ ఈ టోర్నమెంట్‌కు ఆర్ధిక సహాకారం అందజేస్తున్నట్లు తెలిపారు. వరుసగా 27వ సారి కూడా నెహ్రూ కప్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం భద్రాచలం ఏజెన్సీ కే తలమానికమని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతకు రూ.35,000, రన్నర్‌కు రూ.25,000లతో పాటు ట్రోపీలు, వ్యక్తిగత అవార్డులు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. టోర్నమెంట్లో ఆడేందుకు ఆసక్తిగల పేరుందిన క్రికెట్ క్లబ్‌లు నవంబర్ 30లోగా కన్వీనర్ ఎస్‌కే.సలీం, అబ్బాస్ ఫుట్‌వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం 9440101108 తమ ఎంట్రీలను పంపాలని సూచించారు. టోర్నమెంటు విజయవంతంకు పట్టణ ప్రజలు, ప్రముఖులు ఎప్పటిలాగే తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555